

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

సంపుటి : 14 | సంచిక :98 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 07-04-2026 | పేజీలు :12 | వెల :03/-


కోల్‌కతా, పంజాబ్ మ్యాచ్ రద్దు








## పవన్ పిఠాపురంకు గుడ్ న్యూస్ -రూ.37.25 కోట్లు విడుదల

పిఠాపురం: కాకినాడ జిల్లా ప్రజలకు గుడ్ న్యూస్. ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి ఫలించింది. పిఠాపురం రైల్వేస్టేషన్‌కి మహర్దశ పట్టింది. డిప్యూటీ సీఎం ప్రయత్నాల మేరకు 'అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్' పరిధిలోకి పిఠాపురం రైల్వేస్టేషన్ చేరింది. ఈ రైల్వేస్టేషన్ పునరుద్ధరణకు కేంద్రం రూ.37.25 కోట్లు కేటాయించింది. త్వరలోనే అభివృద్ధి పనులు చకచకా ప్రారంభం కానున్నాయి. దీంతో పిఠాపురం రైల్వేస్టేషన్ రూపురేఖలు మారనున్నాయి.దీనిపై పిఠాపురం నియోజకవర్గ ప్రజలు, జిల్లా వాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటి నుంచో స్టేషన్ మరమ్మతు పనులు పెండింగ్‌లో ఉన్నాయని.. తమ అభిమాన నటుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో నేడు సమస్యలు తొలగిపోతున్నాయని హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా,




అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద ఎంపిక చేసిన రైల్వేస్టేషన్లను అత్యాధునిక మౌలిక సదుపాయాలతో కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది.

## కేరళ సీఎంకు తెలంగాణ సీఎం సవాల్

హైదరాబాద్, ఏప్రిల్ 06: తెలంగాణ ప్రభుత్వంపై కేరళ సీఎం పినరయి విజయన్ విమర్శలపై సీఎం రేవంత్ రెడ్డి సోమవారం హైదరాబాద్‌లో స్పందించారు. తెలంగాణ అభివృద్ధిపై మీతో చర్చకు తాను సిద్ధమని కేరళ సీఎం పినరయి విజయన్‌కి సీఎం రేవంత్ సవాల్ చేశారు. ఏప్రిల్ 7వ తేదీన కేరళ రాజధాని తిరువనంతపురంలో ముఖాముఖి చర్చకు సిద్ధమన్నారు. తెలంగాణలోని పాత డేటాతో విజయన్ విమర్శలు చేశారని వివరించారు. 2023 డిసెంబర్ నాటికే ఆ పాత డేటా శకం ముగిసిందన్నారు రేవంత్. తెలంగాణ వృద్ధి రేటు టాప్‌లో ఉందని వివరించారు. 2024-25లో తెలంగాణ జీఎస్‌డీపీ (+ూణూ) 10.1 శాతం వృద్ధి సాధించిందని తెలిపారు. పెద్ద రాష్ట్రాల్లో తెలంగాణ నంబర్ వన్ స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతు సంక్షేమమే ధ్యేయంగా రూ.2 లక్షల వరకు రుణ మాఫీ చేశామని చెప్పారు. అలాగే 25.36 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూర్చామని తెలంగాణ సీఎం సోదాహరణగా వివరించారు. గడచిన 28 నెలల్లో 67,763 ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు పూర్తి చేశామని గణాంకాలతో సహా వివరించారు. కేరళలో



బ్రెయిన్ డ్రైన్ పెరిగిపోయిందంటూ సీఎం రేవంత్ ఈ సందర్భంగా ఆందోళన వ్యక్తం చేశారు. అదే విధంగా ఆ రాష్ట్రంలోని పారిశ్రామిక వృద్ధి సైతం కుంటుపడిందని తెలిపారు. ప్రముఖ నటుడు మోహన్ లాల్ ఫేమస్ డైలాగ్ "నీ పో, మోనే విజయన్ అంటూ సీఎం రేవంత్ రెడ్డి వ్యంగ్యంగా అన్నారు.కేరళ అసెంబ్లీ ఎన్నికలు మరికొద్ది రోజుల్లో జరగనున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తరఫున కేరళలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

## గోదావరి పుష్కరాలకు సన్నద్ధం

గోదావరి పుష్కరాల నిర్వహణకు ప్రభుత్వ యంత్రాంగం ఇప్పటి నుంచే సన్నద్ధం అవుతోంది. మంచిర్యాలలోని గోదావరి తీరం. రూ. 50 కోట్లకుపైగా నిధులతో ఏర్పాట్లుల. గోదావరి పుష్కరాల నిర్వహణకు ప్రభుత్వ యంత్రాంగం ఇప్పటి నుంచే సన్నద్ధం అవుతోంది. నదీతీరంలో పుష్కర ఘాట్ల అభివృద్ధితోపాటు రహదారులు, భక్తుల సౌకర్యాల కోసం సమగ్ర ప్రణాళిక సిద్ధం చేస్తోంది. 2027 జూన్ 26 నుంచి జూలై 7వ తేదీ వరకు 12 రోజుల పాటు జరిగే గోదావరి పుష్కరాలకు జిల్లా వ్యాప్తంగా పెద్దసంఖ్యలో భక్తులు వస్తారనే అంచనాల తో అవసరమైన ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.



## యువత ఉద్యోగాలు సృష్టించే వారుగా ఎదగాలి -కేటీఆర్

భారతీయ యువత కేవలం ఉద్యోగాల కోసం వెతికేవారుగా కాకుండా, పారిశ్రామికవేత్తలుగా మారి ఉద్యోగాలను సృష్టించేవారు గా ఎదగాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీ రామారావు పిలుపునిచ్చారు. అమెరికాలోని ప్రతిష్టాత్మక కొలంబియా యూనివర్సిటీలో నిర్వహించిన 'ఫైర్‌సైడ్ చాట్'లో ఆయన పాల్గొని ప్రసంగించారు.



## ఉపాధి హామీ పథకం మేట్‌లతోనే విజయం'

**జూలూరుపాడు ఎంపీడీఓ తాళ్లూరి రవి**

జూలూరుపాడు, ఏప్రిల్ 06 : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో క్షేత్రస్థాయిలో మేట్‌ల పాత్ర అత్యంత కీలకమని, వారు బాధ్యతాయుతంగా వ్యవహరించినప్పుడే కూలీలకు సరైన న్యాయం జరుగుతుందని జూలూరుపాడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి తాళ్లూరి రవి అన్నారు. మండల పరిధిలోని 50 మంది కూలీలకు ఒకరు చొప్పున ఎంపిక చేసిన మేట్‌లకు సోమవారం ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని కూలీలను చైతన్యపరిచి, వారికి పని కల్పించడంలో మేట్‌లు ముందుండాలని సూచించారు.



## టోల్ ప్లాజాల వద్ద ఇకపై 'నో క్యాష్'

హైదరాబాద్: జాతీయ రహదారులపై ప్రయాణించే వారికి కేంద్ర ప్రభుత్వం కీలకమైన అప్‌డేట్ ఇచ్చింది. ఏప్రిల్ 10వ తేదీ నుంచి దేశవ్యాప్తంగా ఉన్న అన్ని టోల్ ప్లాజాల వద్ద నగదు చెల్లింపులను పూర్తిగా నిషేధిస్తున్నట్టు ప్రకటించింది. ఇకపై టోల్ రుసుమును కేవలం డిజిటల్ పద్ధతుల్లోనే చెల్లించాల్సి ఉంటుంది. ఈ మార్పులతో టోల్ గేట్ల వద్ద ట్రాఫిక్ సమస్యలు తగ్గుముఖం పడతాయని ప్రభుత్వం భావిస్తోంది. తాజా నిబంధనల ప్రకారం, వాహనదారులు టోల్ రుసుమును ఫాస్టాగ్ లేదా యూపీఐ ద్వారా మాత్రమే చెల్లించాలి. ఒకవేళ వాహనానికి ఫాస్టాగ్ లేకపోతే, యూపీఐ ద్వారా సాధారణ రుసుము కంటే 1.25 రెట్లు అధికంగా చెల్లించాల్సి వస్తుంది. టోల్ ప్లాజాల వద్ద నగదు స్వీకరించే కౌంటర్లు పూర్తిగా మూసివేయనున్నారు.



## క్యూబాకు అండగా నిలబడదాం

**సీపీఐ(ఎం) ఏపీ రాష్ట్ర కమిటీ**

"అమెరికా నుంచి తీవ్రమైన ఆర్థిక దిగ్బంధనాన్ని ఎదుర్కొంటున్న క్యూబాకు విరాళాలిచ్చి, సంఘీభావం ప్రకటించి, అండగా నిలబడాలని సీపీఐ(ఎం) ఏపీ రాష్ట్ర కమిటీ ప్రజలకు పిలుపునిచ్చింది. ఈమేరకు విడుదల చేసిన ప్రకటనను దిగువన ఇస్తున్నాం. "కేవలం కోటి జనాభా కలిగిన చిన్న దేశం క్యూబాడ తనకు లొంగడం లేదని కక్షగట్టి ఆరు దశాబ్దాలుగా కత్తులు దూస్తోంది అమెరికా. ఇరాన్ తర్వాత క్యూబాపైనే దాడి అని బెదిరిస్తోంది. అమెరికా ప్రభుత్వం క్యూబా విప్లవయోధుడు ఫైడల్ కాస్ట్రోను చంపడానికి 638 సార్లు కుట్ర చేసి విఫలమైంది. బొలీవియాలో చేగువేరా, చిలీలో అలెండీ, ఇరాక్‌లో సద్దాం హుస్సేన్, లిబియాలో గడాఫీలను చంపింది. ఆఫ్ఘనిస్తాన్‌ను సర్వనాశనం చేసింది. ఇటీవల వెనుజులా అధ్యక్షుడు మదురో దంపతులను ఎత్తుకుపోయింది. ఇప్పుడు ఇజ్రాయిల్‌తో కలసి ఇరాన్‌పై యుద్ధం చేస్తోంది.



## ఢిల్లీ అసెంబ్లీలో భద్రతా లోపం

-హైదరాబాద్: ఢిల్లీ అసెంబ్లీలో తీవ్ర భద్రతా లోపం జరిగింది. ఓ దుండగుడు తన కారుతో అసెంబ్లీ లోపలికి ప్రవేశించాడు. గేటును కారుతో ఢీకొట్టి అసెంబ్లీ ఆవరణలోకి వెళ్లాడు. గేటు నెంబర్ 2 వద్ద మధ్యాహ్నం రెండు గంటలకు ఈ ఘటన జరిగింది. కారుకు యూపీ రిజిస్ట్రేషన్ నెంబర్ ఉన్నది. ఆ కారులో వచ్చిన డ్రైవర్.. అసెంబ్లీ స్పీకర్ విజేందర్ గుప్తా ఆఫీసు దిశగా వెళ్లాడు. అక్కడ నుంచి వెనుదిరిగే ముందు అతను ఫ్లవర్ బొకే ఉంచినట్లు ఢిల్లీ సెక్రటేరియేట్ అధికారి తెలిపారు. ఈ ఘటన తీవ్ర కలకలం రేపింది. భద్రతా వైఫల్యం జరిగినట్లు అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు.



## విద్వేషం జొప్పిస్తున్న బీజేపీ

**అసోం సభలో రాహుల్ గాంధీ విమర్శ**

గౌహతీ : ప్రజల మధ్యన విభజన తీసుకొచ్చి రాజకీయ లబ్ది పొందేందుకు బీజేపీ విద్వేషం వ్యాప్తి చేస్తోందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాహుల్ గాంధీ విమర్శించారు. అసోంలోని బిశ్వనాథ్ చరియాలీలో ఆదివారం నిర్వహించిన ప్రచార సభలో రాహుల్ ప్రసంగించారు. అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మను విద్వేషం విరజిమ్మే నేతగా ఆయన పేర్కొన్నారు. హిమంత క్షమాపణలు కోరినా.. వదిలిపెట్టబోమని, చట్టపరంగా కచ్చితంగా చర్యలు తీసుకుంటామని రాహుల్ అన్నారు. దేశంలోనే అత్యంత అవినీతిపరుడైన ముఖ్యమంత్రిగా రాహుల్ పేర్కొన్నారు.



## రూ.650 కోట్లకుపైగా సీజ్

**అత్యధికంగా పశ్చిమబెంగాల్‌లో రూ.319 కోట్లు**

**క్యాష్, డ్రగ్స్, మద్యం, బంగారు ఆభరణాల సీజ్ :ఈసీ వెల్లడి**

న్యూఢిల్లీ : త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో రూ.650 కోట్లకుపైగా విలువైన నగదు, మాదకద్రవ్యాలు, మద్యం పట్టుబడినట్టు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) తెలిపింది. ఇందులో రూ.230 కోట్లు విలువైన డ్రగ్స్, రూ.231.01 కోట్లు విలువైన కానుకలు ఉన్నాయని చెప్పింది. రూ.79.3 కోట్లు విలువైన 29.63 లక్షల లీటర్ల మద్యం, రూ.53.2 కోట్ల నగదు, రూ.58 కోట్లు విలువైన బంగారం, వెండి ఆభరణాలను సీజ్ చేశామని పేర్కొంది.



# దేశ అభివృద్ధికి బిజెపి కట్టుబడి ఉంది



**మహానంది, పల్లె వెలుగు**

దేశ అభివృద్ధికి బిజెపి కట్టుబడి ఉందని బిజెపి శ్రీశైలం నియోజకవర్గం స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ పడకండ్ల నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో బిజెపి 46వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.పార్టీ జెండాను ఆవిష్కరించి, స్వీట్లు పంచి పెట్టారు. ఆయన మాట్లాడుతూ.. దేశంలో ప్రముఖ జాతీయ పార్టీలలో భారతీయ జనతా పార్టీ ఒకటని అన్నారు.నరేంద్ర మోడీ దశాబ్ద పాలనలో దేశం వికసిత్ భారత్ వైపు నడుస్తోందని ప్రశంసించారు. బిజెపి అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించిందని, నరేంద్ర మోడీ నాయకత్వంతో దేశాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో పార్టీ ముందుకు దూసుకెళ్తు ప్రపంచ దేశాలే భారత్ వైపు చూసేలా బిజెపి పరిపాలన కొనసాగుతుందన్నారు.పార్టీ త్యాగమూర్తులు అయిన శ్యాం ప్రసాద్ ముఖర్జీ, దీన్ దయాల్ ఉపాధ్యాయ ఎల్.కె అద్వానీ, అటల్ బిహారీ వాజ్పేయి లాంటి మరెందరో గొప్ప గొప్ప పార్టీ కురువృద్ధులను స్మరించుకొని వారి యొక్క ఆశయాలను కొనసాగించాలన్నారు. వారి అడుగుజాడల్లో నడవాలని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు లక్ష్మీనారాయణ, భాను చంద్ర, శ్రీనివాసులు,మహేష్, బ్రహ్మయ్య, మహిళా విభాగం నాయకురాలు పడకండ్ల నారాయణమ్మ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాలే లక్ష్యంగా రెచ్చిపోతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠా గుట్టురట్టు









**ఓర్వకల్లు పోలీసుల 'సింగం' పంజా.. ఇద్దరు మహారాష్ట్ర కేటుగాళ్లు అరెస్ట్!**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

భక్తిని అడ్డం పెట్టుకుని, పవిత్ర దేవాలయాలనే ఆదాయ వనరులుగా మార్చుకున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠా ఆట కట్టించారు ఓర్వకల్లు పోలీసులు. కాలువబుగ్గ శ్రీ భ్రమరాంబ సమేత బుగ్గ రామేశ్వర స్వామి దేవాలయంలో జరిగిన చోరీ కేసును సవాల్‌గా తీసుకున్న పోలీసులు, సాంకేతిక పరిజ్ఞానంతో వేటాడి మరీ నిందితులను కటకటాల్లోకి నెట్టారు. ఘటన నేపథ్యం: గత నెల మార్చి 16/17 తేదీల్లో గుర్తుతెలియని దొంగలు కాలువబుగ్గ ఆలయంలో చొరబడి దొంగతనానికి పాల్పడ్డారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు. కర్నూలు డీఎస్పీ జె. బాబు ప్రసాద్ పర్యవేక్షణలో, ఓర్వకల్లు మరియు పొరుగు స్టేషన్ల ఎస్సైలు జరిపిన మెరుపు దాడిలో కీలక నిందితులు చిక్కారు. నిందితుల వివరాలు: అరెస్టయిన వారిలో మహారాష్ట్రకు చెందిన అర్జున్ పూనం కుంభర్ (పుణె), అక్షయ్ జైసింగ్ ఠాకూర్ (చించ్వాడ్) ఉన్నారు. వీరు తమ సహచరులు జైర్నల్, అమిత్, బజరంగీలతో కలిసి ముఠాగా ఏర్పడి తెలుగు రాష్ట్రాల్లోని ఆలయాల్లో చోరీలకు పాల్పడుతున్నట్లు తేలింది. పోలీసుల వేటలో దొరికిన సొత్తు: నిందితుల వద్ద నుండి కింది వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు: వెండి వస్తువులు: వెండి నాగభరణం ముక్కలు, వెండి సింహం విగ్రహం ముక్కలు, అమ్మవారి పీఠం ముక్క, ధారా పాత్ర. వాహనం: మహారాష్ట్ర రిజిస్ట్రేషన్ కలిగిన మారుతీ సుజుకీ వాగన్-ఆర్ (14=4662). పరికరాలు: తాళాలు పగులగొట్టే పెద్ద బోల్ట్ కట్టర్, స్క్రూ డ్రైవర్లు, గ్లౌజులు మరియు నిందితుల మొబైల్ ఫోన్లు. గూగుల్ మ్యాప్సే వీరి రూట్ మ్యాప్! విచారణలో దిమ్మతిరిగే నిజాలు వెలుగులోకి వచ్చాయి. ఈ ముఠా హైటెక్ పద్ధతిలో గూగుల్ మ్యాప్స్ ద్వారా ఏ దేవాలయం ఎక్కడ ఉంది? రాత్రి పూట సెక్యూరిటీ ఎలా ఉంది? అన్న విషయాలను రెక్కీ నిర్వహించేవారు. పక్కా ప్లాన్‌తో అర్ధరాత్రి సమయంలో తాళాలు కట్ చేసి విగ్రహాలను, వెండి ఆభరణాలను దోచుకునేవారు. నెల్లూరు జిల్లా దత్తలూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్లమ్మ గుడిలో కూడా వీరే చోరీ చేసినట్లు విచారణలో తేలింది. పోలీస్ యంత్రాంగానికి ప్రశంసలు: కేసును అత్యంత వేగంగా ఛేధించిన డీఎస్పీ బాబు ప్రసాద్, సి.ఐ. చంద్రబాబు నాయుడు, ఎస్సైలు సునీల్ కుమార్, ధనంజయ, అఖిల్, మోహన్ కిషోర్ రెడ్డి మరియు సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు. మిగిలిన నిందితుల కోసం గాలింపు ముమ్మరం చేశారు. ప్రజలకు విజ్ఞప్తి: దేవాలయాల వద్ద ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఓర్వకల్లు పోలీసులు కోరుతున్నారు.

# ఉపాధి కూలీలకు గాయాలు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 6 :**



ఉపాధి పనులు లేక ఇతర గ్రామాలకు వలస వెళ్లిన పలువురు కూలీలకు గాయాలయ్యాయని వ్యవసాయ కార్మిక సంఘం ఆరోపించింది. ఉపాధి పనులు లేక ఈర్నపాడు గ్రామానికి చెందిన పలువురు కూలీలు ప్రకాశం జిల్లా గిద్దలూరు దగ్గరలో గల కృష్ణ శెట్టి పల్లెకు వలస వెళ్లారని పేర్కొన్నారు వ్యవసాయ పనులు ముగించుకుని ఇంటికి తిరిగి ఆటోలో వస్తున్న సమయంలో ఆదివారంనాడు ప్రమాదం జరిగిందని పేర్కొన్నారు ఆటోలో 14 మంది ఉండగా 9 మందికి గాయాలయ్యాయని, వారిలో పుల్లమ్మకు చేయి విరుగగా ముఖంపై పుట్లు పడ్డాయని ఆమె పరిస్థితి ఆందోళనకరంగా ఉందని పేర్కొన్నారు. మరో మహిళ శకుంతలకు కూడా గాయాలు అయ్యాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు కుళాయి స్వామి డేవిడ్ లు మాట్లాడుతూ గ్రామంలో ఉపాధి పనులు లేక ప్రజలు వలసలకు వెళ్లి ప్రమాదాలకు గురవుతున్నారని ఆరోపించారు. ఉపాధి కూలీలకు ఏ పీ ఓ ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామాలలో ఉపాధి పనులను కల్పించడం లేదని వారి పేర్కొన్నారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను వారు పరామర్శించారు. ప్రమాదానికి గురి అయిన వారికి ఆర్థిక సహాయం అందించాలని మెరుగైన చికిత్స అందేలా చర్యలు చేపట్టాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రామచంద్రుడు ఉపాధ్యక్షులు సుబ్బరాయుడు పాల్గొన్నారు. వారం నుండి ఉపాధి పనులు- ఏపీవో వసుధారెడ్డి బండి ఆత్మకూరు మండలంలో వారం రోజుల నుండి ఉపాధి పనులను చేపడుతూ ఉన్నామని అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వసుధా రెడ్డి వివరించారు. ఈర్న పాడు గ్రామంలో కూడా ఉపాధి పనులు జరుగుతున్నాయని, సోమవారం నాడు కూడా కూలీలు ఉపాధి పనులను చేయడం జరిగిందని పేర్కొన్నారు. గ్రామంలో ఉపాధి పనులు చేపట్టడం లేదని వ్యవసాయ కార్మిక సంఘం నాయకుల ఆరోపణలు అవాస్తవమని పేర్కొన్నారు.

# ప్రైవేట్ ట్రావెల్స్ 'దోపిడీ'పై రవాణా శాఖ పంజా


**కర్నూలు జిల్లాలో 1178 బస్సుల తనిఖీ.. 188 కేసులు నమోదు, 6 బస్సులు సీజ్!**

**నిబంధనలు అతిక్రమిస్తే ఉపేక్షించేది లేదు: డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ హెచ్చరిక**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**







ప్రయాణికుల భద్రతను గాలికొదిలేసి, నిబంధనలకు పాతర వేస్తున్న ప్రైవేట్ కాంట్రాక్ట్ క్యారేజ్ బస్సులపై కర్నూలు జిల్లా రవాణా శాఖ అధికారులు కొరడా ఝులిపించారు. గత పది రోజులుగా జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రత్యేక తనిఖీల్లో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. రవాణా శాఖ నిబంధనలను బేఖాతరు చేస్తున్న ట్రావెల్స్ యాజమాన్యాలకు భారీ జరిమానాలు విధిస్తూ అధికారులు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. రికార్డు స్థాయిలో తనిఖీలు – భారీ జరిమానా: డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఆదేశాల మేరకు మార్చి 26 నుండి ఏప్రిల్ 5వ తేదీ వరకు జిల్లాలో విస్తృత తనిఖీలు చేపట్టారు. తనిఖీ చేసిన వాహనాలు: 1178 బస్సులు నమోదైన కేసులు: 188 సీజ్ చేసిన బస్సులు: 06 విధించిన మొత్తం జరిమానా: రూ. 35,12,130/- ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటం! తనిఖీల సందర్భంగా అధికారులు గుర్తించిన ఉల్లంఘనలు దిగ్భ్రాంతిని కలిగిస్తున్నాయి. కేవలం లాభాపేక్షే ధ్యేయంగా ప్రయాణికుల ప్రాణాలను పణంగా పెడుతున్నట్లు స్పష్టమైంది. మృత్యుపాశాలుగా ఎమర్జెన్సీ ఎగ్జిట్లు: అత్యవసర సమయంలో ప్రయాణికులు బయటకు రావాల్సిన 'ఎమర్జెన్సీ ఎగ్జిట్' ద్వారాల ముందు అదనపు సీట్లు ఏర్పాటు చేసి ప్రయాణికుల దారిని అడ్డుకుంటున్నారు. అక్రమ సరుకు రవాణా: ప్రయాణికుల బస్సుల్లో నిబంధనలకు విరుద్ధంగా కమర్షియల్ (మెర్చంటైల్) గూడ్స్ తరలిస్తూ బస్సులను గూడ్స్ వాహనాలుగా మార్చేశారు. పత్రాలు లేని ప్రయాణం: ట్యాక్స్ చెల్లించకుండా, పర్మిట్లు లేకుండా, కనీసం ఇన్సూరెన్స్ కూడా లేని వాహనాలను రోడ్లపైకి తెస్తున్నట్లు అధికారులు గుర్తించారు. తనిఖీలు నిరంతరం కొనసాగుతాయి: "ప్రయాణికుల భద్రత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడే ప్రసక్తి లేదు. నిబంధనలు ఉల్లంఘించే వాహన యజమానులు, నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఈ ప్రత్యేక తనిఖీలు కేవలం ఆరంభం మాత్రమే, రానున్న రోజుల్లో డ్రైవ్‌ను మరింత ఉధృతం చేస్తాం" అని డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ హెచ్చరించారు. వాహన యజమానులు వెంటనే తమ రికార్డులను సరిచేసుకోవాలని, నిబంధనల ప్రకారం వాహనాలను నడపాలని సూచించారు.

# రుద్రవరం భారత్ గ్యాస్ ఏజెన్సీ పై చర్యలు తీసుకోవాలి.. సీపీఐ

**మహానంది, పల్లె వెలుగు**



మహానంది మండలంలోని గ్రామాల్లో సప్లై చేస్తున్న రుద్రవరం జాకీర్ హుస్సేన్ భారత్ గ్యాస్ ఏజెన్సీ పై చర్యలు తీసుకోవాలని మండల సీపీఐ మండల కార్యదర్శి ఆర్. సామేలు.రైతు సంఘం జిల్లా నాయకులు పి. రాజు డిమాండ్ చేశారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రమాదేవికి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.. మండలంలో 30 రోజుల నుండి గ్యాస్ ఏజెన్సీ వారు వినియోగదారులకు సరైన సరఫరా చేయటం లేదన్నారు.వినియోగదారులను ఇబ్బంది గురి చేస్తున్నారని విమర్శించారు. గ్యాస్ వచ్చిన వినియోగదారులకు సరైన సమాచారం ఇవ్వకుండా,అక్రమ మార్గంలో బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నారని ఆరోపించారు.వినియోగదారులు సమాచారం మేరకు జాకీర్ హుస్సేన్ భారత్ గ్యాస్ ఏజెన్సీ పై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో.సిపిఐ మండల సహాయ కార్యదర్శి చల్ల శ్రీనివాసులు, లక్ష్మణ్, దస్తగీర్ వలి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవార్ల అనుగ్రహంతో దొర్నిపాడులో తిరుణాల మహోత్సవం

**దొర్నిపాడు ఏప్రిల్ 6 పల్లె వెలుగు న్యూస్**





మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామంలో కొలువుదీరి గ్రామ ప్రజలను కాపాడుతున్న గణాది చౌడేశ్వరి దేవి, శ్రీ మహంకాళి అంకాలమ్మ దేవి, గంగాభవాని దేవి అమ్మవార్లఅనుగ్రహంతో 13 సంవత్సరాల తర్వాత తిరుణాల మహోత్సవ కార్యక్రమాలను గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి సోమవారం శ్రీకారం చుట్టి చౌడేశ్వరి దేవి అమ్మవారికి గ్రామ ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి కాయా కర్పూరాలను సమర్పించి బెల్లం నైవేద్యంతో అమ్మవారి నోటిని తీపి చేసి తిరుణాల మహోత్సవ కార్యక్రమాలను నిర్వహించేందుకు గ్రామ పెద్దలందరూ సమావేశమై తేదీలనునిర్ణయించుకున్నారు, ఈ సందర్భంగా పురోహితులు ఇంద్రకంటి లక్ష్మీకాంతశర్మ ,దోర్నాల ప్రసాద్ శర్మ ,శ్రీధర్ శర్మ లు మాట్లాడుతూ అమ్మవార్ల తిరుణాల మహోత్సవ కార్యక్రమాలను 1976, 83, 99 2013 సంవత్సరాలలో 9, 11, 13 లో 13 సంవత్సరాలకు ఒకసారి అమ్మవారి తిరుణాల నిర్వహిస్తున్నామన్నారు అదేవిధంగా 2026 సంవత్సరంలో 13 సంవత్సరాలు అయిన సందర్భంగా తిరుణాలను గ్రామ ప్రజలు, పెద్దల అంగీకారంతో మే నెల 5, 6, 7 తేదీలలో తిరుణాలను నిర్వహించేందుకుశ్రీకారం చుట్టామన్నారు, ఆచారం ప్రకారము సోమవారం గ్రామంలో కొలువైన అమ్మవార్లకు నోరు తీపి చేసి శుభకార్యం నిర్వహించడం ఆనువాయితీఅన్నారు, అందులో భాగంగా అమ్మవార్లకు బెల్లం నైవేద్యంగా సమర్పించి అమ్మవార్ల అనుగ్రహము ఆశీస్సులతోమా యొక్క గ్రామము దేశము బాగుండాల దేవతలారా అని నియమముపాటిస్తూ ప్రతిజ్ఞ చేయించమన్నారు,మీ యొక్క పూజా కార్యక్రమాలు అయిపోయేంతవరకు మా గ్రామంలో ఎలాంటి మాంసాహారాలను ముట్టము అమ్మవారు అని అమ్మవారి సమక్షంలో ప్రతిజ్ఞ చేశామన్నారు ఏలాంటి ఆటంకాలు జరగకుండా నిర్విఘ్నంగా కార్యక్రమం నెరవేర్చాలి అని అమ్మవారిని కోరుకున్నామన్నారు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్దలు అన్ని కులాల మతాలవారు పాల్గొన్నారు.

# రైతు కు ఇచ్చే సబ్సిడీలు, మహిళా రుణాలపై ఆరా






**మార్కెట్ యార్డ్ షాపులను వెంటనే ప్రభుత్వానికి అప్పగించాలి. టెక్కె ప్రాంతంలో మంత్రి ఫరూక్ ఆకస్మిక తనిఖీ.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల పట్టణంలోని టెక్కె ప్రాంతంలో ఉన్న వివిధ సహకార సంస్థలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు ఎన్ఎండి ఫరూక్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన శిల్పా సూపర్ మార్కెట్, శిల్పా మహిళా సహకార్, శిల్పా రైతు సమాఖ్య మరియు నంది రైతు సమాఖ్యలను నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు ఆధ్వర్యంలో మంత్రి వర్యులు ఎన్ఎండి ఫరూక్ స్వయంగా తనిఖీ చేశారు. మంత్రి ఫరూక్ షాపులన్నింటినీ కలియతిరుగుతూ, రైతులకు అందిస్తున్న సబ్సిడీలు, మహిళలకు మంజూరు చేస్తున్న రుణాలు మరియు సామాన్య ప్రజలకు నిత్యవసర సరుకులపై ఇస్తున్న డిస్కౌంట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఈ షాపుల లీజు గడువు ముగిసినందున, వాటిని నిర్వహిస్తున్న వారు వెంటనే మార్కెట్ యార్డ్‌కు షాపులను అప్పగించాలని మంత్రి ఫరూక్ ఆదేశించారు. "ప్రస్తుతం ఒక్కో షాపుకు కేవలం రూ. 2,700 మాత్రమే అద్దె చెల్లిస్తున్నారు, ఇది వాస్తవ మార్కెట్ ధర కంటే చాలా తక్కువ. ఇదే ప్రాంతంలో ఎదురుగా ఉన్న షాపుల అద్దె రూ. 15,000 నుండి రూ. 20,000 వరకు ఉందని . ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా ఉండేందుకు వీటిని వెంటనే హ్యాండోవర్ చేయాలి" అని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మార్కెట్ యార్డ్ ఆస్తులను సక్రమంగా వినియోగించుకోవాలని, లీజుదారులు సహకరించాలని ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ సూచించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తులు ప్రజల ప్రయోజనాల కోసం ఉపయోగపడాలని . టెక్కె ప్రాంతంలోని ఈ షాపుల లీజు గడువు ఎప్పుడో ముగిసిపోయిందని . ప్రస్తుతం ఇక్కడ ఒక్కో షాపుకు కేవలం 2,700 మాత్రమే అద్దె చెల్లిస్తుండటం గమనార్హం అన్నారు. సరిగ్గా వీటికి ఎదురుగా ఉన్న ప్రైవేటు షాపుల బాడుగలు ₹15,000 నుండి ₹20,000 వరకు పలుకుతున్నాయిని . ఇలాంటి పరిస్థితుల్లో అతి తక్కువ అద్దెకు ప్రభుత్వ షాపులను కొనసాగించడం వల్ల మార్కెట్ యార్డ్ ఆదాయానికి భారీగా గండి పడుతోందని తెలిపారు . కాబట్టి, లీజుదారులు వెంటనే స్పందించి ఈ షాపులను మార్కెట్ యార్డ్ అధికారులకు హ్యాండోవర్ చేయాలని. అదేవిధంగా, రైతులకు ఇచ్చే సబ్సిడీలు, మహిళలకు అందే రుణాలు మరియు ప్రజలకు నిత్యవసర వస్తువులపై ఇచ్చే రాయితీలు క్షేత్రస్థాయిలో అర్హులకు సక్రమంగా అందుతున్నాయో లేదో అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి. అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రంగ ప్రసాద్, డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు




**ఏ.జి.మ్ రమేష్ కుమార్ & క్లస్టర్ ప్రిన్సిపాల్ అన్వర్ బాషా ఆధ్వర్యంలో.**

**ఆదోని (పల్లె వెలుగు):**

ఆదోని నారాయణ పాఠశాల వారి మొదటి వార్షికోస్తవం మున్సిపల్ మైదానంలో అంగరంగా వైభావముగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆదోని డిప్యూటీ డిఇ ఓ రాజేంద్రప్రసాద్ మరియు మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ నాజిర్ & ఆదోని టిడిపి యూత్ లీడర్ మారుతి నాయుడు & టూ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి అతిథులుగా క్లస్టర్ ప్రిన్సిపల్ ఎం అన్వర్ భాష మరియు స్పోర్ట్స్ ఆర్ అండ్ డి అరుణ్ పవన్ హై స్కూల్ జెడ్ సి శ్రీహరి రెడ్డి ఈఛాంప్స్ ప్రియాంక & ఈ జెడ్ సి జైబా ఏజిమ్ అనలసిస్ట్ పవన్, సాఫ్ట్ స్కిల్స్ ఆర్ ఎస్ టి ప్రకాష్, ఐటీ టీం లీడర్ శివ ఈ సభ కు అధ్యక్షత వహించినటువంటి ఆదోని నారాయణ ప్రిన్సిపల్ శ్రీలక్ష్మీ రెడ్డి మాట్లాడుతూ ఈరోజు మన నారాయణ పాఠశాల మొదటి వార్షికోత్సవ వేడుకలను జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉంది ఈ ప్రత్యేకమైన రోజున మనందరం ఇక్కడ కలుసుకోవడం ఎంతో సంతోషకరం గడిచిన విద్యా సంవత్సరం మనకు ఎన్నో విజయాలను, జ్ఞాపకాలను అందించింది చదువులోనే కాకుండా ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా మన విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు మన పాఠశాల కేవలం పుస్తక జ్ఞానమే కాకుండా, క్రమశిక్షణ, నైతిక విలువలు, మరియు సామాజిక బాధ్యతను కూడా బోధిస్తుంది మనమందరం ఈ ఎత్తుకు ఎదగడానికి, నిరంతరం శ్రమిస్తున్న ఉపాధ్యాయులకు, మరియు మనకు మద్దతుగా నిలుస్తున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. అన్వర్ బాషా మాట్లాడుతూ ఈ రోజు మన విద్యార్థులు ప్రదర్శించబోయే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, వారి సృజనాత్మకతకు అద్దంపడతాయి ఈ రోజును చిరస్మరణీయంగా మార్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు డిప్యూటీ డి ఇ ఓ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ మీ పాఠశాల వార్షికోత్సవానికి హాజరవ్వడం నాకు దక్కిన గౌరవం. ఇలాంటి కార్యక్రమాలు ఇక్కడి ఉత్సాహభరితమైన, చైతన్యవంతమైన విద్యా వాతావరణానికి నిదర్శనం మారుతీ నాయుడు మాట్లాడుతూ పాఠశాల సంపూర్ణ వికాసానికి కట్టుబడి ఉండటాన్ని ప్రతిబింబించే ఉత్సాహభరితమైన ప్రదర్శనలను, అద్భుతమైన ప్రతిభను నేను ప్రత్యక్షంగా చూశాను విద్యార్థులందరికీ, గుర్తుంచుకోండి, అంకితభావం మరియు పట్టుదలతోనే విజయం లభిస్తుంది. పాఠశాలలో మీ సమయాన్ని ఆస్వాదించండి మరియు అభివృద్ధి చెందడానికి ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకోండి. నేటి ప్రదర్శనలో తమ అంకితభావం స్పష్టంగా కనబడుతున్న ఉపాధ్యాయులకు మరియు సిబ్బందికి నా హృదయపూర్వక అభినందనలు రెండవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వార్షికోత్సవ వేడుక పాఠశాల సమాజంలో గర్వం మరియు ఐక్యతా భావాన్ని పెంపొందిస్తుంది, ఎందుకంటే ఇది ఆ సంవత్సరపు విజయాలను మరియు విద్య యొక్క సానుకూల ప్రభావాన్ని సమీక్షించుకోవడానికి అందరినీ ఒకచోట చేర్చుతుంది ఇది విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల మధ్య బంధాన్ని బలపరుస్తూ, వారి కృషికి మరియు సృజనాత్మకతకు గుర్తింపు పొంది రాణించడానికి ఒక అవకాశాన్ని కూడా అందిస్తుంది కార్యక్రమం అనంతరం మారుతీ నాయుడు పుట్టినరోజు వేడుకను జరుపుకున్నారు ఈ కార్యక్రమములో విద్యార్థిని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగినది.





# నంద్యాల మార్కెట్ యార్డ్‌లో ఉచిత మంచినీటి పంపిణీని కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్




**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో**

నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మంచినీటి పంపిణీ కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఈరోజు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. మంత్రి ఫరూక్ రిబ్బన్ కట్ చేసి ఈ కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ, ఎండల తీవ్రత దృష్ట్యా మార్కెట్ యార్డ్‌కు వచ్చే రైతులు, కూలీలు మరియు సామాన్య ప్రజల దాహార్తిని తీర్చడానికి ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన చైర్మన్ గుంటుపల్లి హరిబాబును ఆయన ప్రత్యేకంగా అభినందించారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు మాట్లాడుతూ వేసవి కాలం ముగిసే వరకు ఈ ఉచిత మంచినీటి సౌకర్యం నిరంతరాయంగా అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రంగ ప్రసాద్, మార్కెట్ యార్డ్ పాలక మండలి సభ్యులు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# శివాజీ పూలే అంబేద్కర్ జయంతి వారోత్సవాలు

**వారోత్సవాల కరపత్రాలు విడుదల చేసిన ప్రముఖులు.**

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఓబీసీ కన్వీనర్ డాక్టర్ హరిప్రసాద్.**




**ఆదోని (పల్లె వెలుగు):**

ఈరోజు హోటల్ భీమాస్ రిసెప్షన్ హాల్ నందు బీ.సీ. ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు ఆధ్వర్యంలో శివాజీ పూలే జయంతి వారోత్సవాల కరపత్రాల సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఓ.బి.సి కన్వీనర్ డాక్టర్ హరిప్రసాద్ మాట్లాడుతూ మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ హక్కులు ఆకాశం నుండి ఊడి పడినవి కావు దేవుళ్ళు ఇచ్చినవి అంతకంటే కాదు మన మహనీయులు ఎన్నో పోరాటాలు చేసి తమజీవితాలను త్యాగం చేయడం వల్ల వచ్చినవే అందుకే ఆ మహనీయుల ఆశయాల పాటలు నడవాలంటే వారి పోరాటాలను త్యాగనిరతిని నిరంతరం భావితరాలకు అందించాలి అదేవిధంగా 2026 ఏప్రిల్ 8 నుండి 14వ తేదీ వరకు ఛత్రపతి శివాజీ మహారాజ్. మహాత్మ జ్యోతిబాపూలే మరియు అంబేద్కర్ జయంతి వారోత్సవాలు జిల్లా వ్యాప్తంగా జరపాలని సమితి నిర్ణయించింది ఏప్రిల్ 8 చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి పురస్కరించుకొని కర్నూల్ లో బుధవారం సాయంత్రం 4-30 ని పూలే విగ్రహం నుండి డైవర్స్ అసోసియేషన్ హాల్ వరకు ర్యాలీ జరుగును అనంతరం సమావేశంలో ప్రొఫెసర్ దేవరాజు మహారాజు ఈ కార్యక్రమం గురించి ప్రసంగించారు ఏప్రిల్ 11 మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి శనివారం సాయంత్రం 6 గం-టీజీవి కళాక్షేత్రం సి క్యాంపు నందు పూలే సినిమా ప్రదర్శించబడును ఏప్రిల్ 14 బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ని పురస్కరించుకొని మంగళవారం సాయంత్రం 4.30 గంటలకు పాత బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్ నుండి యునాని హాస్పిటల్ వరకు ర్యాలీ అనంతరం సమావేశము జరుగును. ఈ కార్యక్రమంలో డివిజన్ వైస్ ప్రెసిడెంట్ దేశెట్టి ప్రకాష్,కత్తి హనుమంతరావు తాలూకా గౌరవ సలహాదారులు వీరభద్ర, టౌన్ వైస్ ప్రెసిడెంట్ బి.రామకృష్ణ, బి రాముడు, బెస్త ప్రకాష్, రామకృష్ణ, మల్లేశ్వరప్ప,కత్తి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పొరపాటట.. సవరించారట

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 6:**

గ్రేట్ త్రి పంచాయతీరాజ్ కార్యదర్శుల జీతాల విషయంలో పొరపాటు జరిగిందని దాన్ని సవరించామని చెబుతూ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శశిభూషణ్ పేరట ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పంచాయత్ రాజు మరియు గ్రామీణ అభివృద్ధి శాఖలో ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన తాజా ఉత్తర్వుల ప్రకారము పంచాయతీ కార్యదర్శుల జీతాల్లో సవరణ చేశారు. ఇప్పటికే 2025 నవంబర్ 4న విడుదలైన ఉత్తర్వులలో గ్రేడ్ 3 పంచాయతీ కార్యదర్శుల జీతం 28,280 నుంచి 89,720 గా పేర్కొన్నారు. అందులో పొరపాటు చేసుకోవడంతో ప్రభుత్వం దాన్ని సవరించి తాజా ఉత్తర్వులు జారీ చేసింది. తాజా ఉత్తర్వుల ప్రకారం గ్రేడ్-3 కార్యదర్శుల జీతాన్ని 25,220 నుంచి 80,910 గా నిర్ణయించారు. ఈ మార్పును వెంటనే అమలు చేయాలని పంచాయతీల శాఖ కమిషనర్ కు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

# సొంతగూటికి చేరిన గోనబావి గ్రామస్తులు

**మభ్యపెట్టి మాయ చేసిన ఘనులు.**

**మాయ మాటలు చెప్పి బలవంతంగా బిజెపి కండువా వేశారు.**

**పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలో ఆహ్వానించిన సాయిప్రసాద్ రెడ్డి.**



**ఆదోని (పల్లె వెలుగు):**



ఆదోని మండలం గోనబావి గ్రామానికి చెందిన కొంతమంది నాయకులను గతంలో ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి హైదరాబాద్‌కు తీసుకెళ్లి, అక్కడ మాయమాటలు చెప్పి బీజేపీ పార్టీలో చేర్పించడం జరిగింది. ఈ ఘటనపై వారు తీవ్రంగా మోసపోయినట్లు తెలిపారు. ఈరోజు మాజీ శాసనసభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆదోని నియోజకవర్గ ఇన్చార్జి వై. సాయి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో, వారు తిరిగి తమ అసలు గృహమైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా తిరిగి పార్టీలో చేరిన బి. రాముడు, కేశన్న, చిన్న కాసిం, పెద్ద కాసిం, పెద్ద బంగారప్ప మరియు మరికొన్ని కుటుంబాలు కలిపి మొత్తం 7 కుటుంబాలు వైయస్సార్ సిపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయి ప్రసాద్ రెడ్డి పై తమకు ఉన్న నమ్మకం ఎప్పటికీ తగ్గదని, ఆయన చేసిన అభివృద్ధి పనులు ఎంతో ఉన్నాయని తెలిపారు. మాపై ఎలాంటి కోపం పెట్టుకోకుండా మళ్లీ మమ్మల్ని ఆప్యాయంగా పార్టీలో చేర్చుకున్నందుకు ఆయనకు ఎప్పటికీ రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు. వారి తిరిగి చేరికతో పార్టీకి మరింత బలం చేకూరిందని నాయకులు పేర్కొన్నారు.

# సర్వేయర్ కు క్లాస్ పీకిన కలెక్టర్

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 6:**

విధి నిర్వహణలో అల సత్వం, నిర్లక్ష్యం వహించే వారికి ఇదే ఆఖరి చాన్స్! ఈసారి అలాంటి అధికారులపై చర్యలు తీవ్రంగా ఉంటాయని కలెక్టర్ రాజకుమారి గనియ తీవ్రంగా హెచ్చరించారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు సంబంధించిన కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ పాల్గొని పలువురు ఉద్యోగస్తులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బండి ఆత్మకూరు మండల సర్వేయర్ నాగప్రసాద్ పనితీరు సరిగా లేదని తీవ్రంగానే హెచ్చరించారని తాజా సమాచారం. రైతులు ఇచ్చే ఫిర్యాదుల విషయంలో సర్వేయర్ సరిగా స్పందించడం లేదని తెలుస్తోంది. నెలల తరబడి నుండి రైతు సమస్యలను పరిష్కరించడంలో తీవ్ర జాప్యం చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ఇకనుండి ఇలాంటి మెమోలు, షోకాజ్ నోటీసులు ఉండవు. చర్యలు తీవ్ర కఠినంగా ఉంటాయని కలెక్టర్ హెచ్చరించినట్లు తెలుస్తోంది. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొనే అధికారులు సమయపాలన పాటించడం లేదని, ఉదయం 9:30 గంటలకే హాజరుకావాల్సి ఉండగా 11 గంటల తర్వాత కొంతమంది అధికారులు పీజిఆర్ఎస్కు హాజరవుతున్నారని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పిజిఆర్ఎస్ లో కొందరు అధికారుల పనితీరు ఏమాత్రం సరిగా లేదని, అటువంటి అధికారులతో వచ్చేవారం ప్రత్యేకంగా సమీక్ష నిర్వహిస్తానని కలెక్టర్ పేర్కొన్నట్లుగా తెలుస్తోంది.

# నినాదంగానే మిగిలిన అందరికీ ఆరోగ్యం

**-ఆరోగ్య హక్కుతోనే అందరికీ ఆరోగ్యం**

**పల్లె వెలుగు :**

78సంవత్సరాల స్వతంత్ర భారత్ లో రాజ్యాంగ లక్ష్యమైన అందరికీ విధ్య ఆరోగ్యం ఒక నినాదంగానే మిగిలింది. వైద్య ఆరోగ్య రంగంలో సాధించిన ప్రగతి ఫలాలు పేదవర్గాలకు చేరువ కాకపోవడం వల్ల ఆధునిక వైద్య సేవలు అందని ద్రాక్ష అయ్యాయి. ఉచిత వైద్య ఆరోగ్య సేవలు పేద వర్గాలకు ఆశించిన మేరకు అందుబాటులో లేవు. ప్రపంచ ఆరోగ్య సంస్థ అందరికీ ఆరోగ్యం అందరికీ ఆరోగ్యం దిశగా అడుగులు వేయడానికి ప్రపంచ దేశాలన్నీ ప్రాథమిక ఆరోగ్య పై దృష్టి సారించాలి .ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ అంటే ప్రజలందరికీ (కుల మత ప్రాంత వర్గ బేధాలు లేకుండా ) సమానమైన నాణ్యమైన కనీస ఆరోగ్య సేవలు ఇంటికి దగ్గరగా అది తక్కువ ధరలో అందుబాటు లోకి రావాలి. ప్రాథమికంగా అందించే వైద్య సేవలు సాంస్కృతికంగా ప్రజలకు ఆమోదయోగ్యమై ఉండాలి. ప్రజలు అనారోగ్యానికి కారణం అవుతున్న వివిధ రంగాలను సమన్వయపరిచి ఒకే వేదికపైకి తీసుకురావాలని ఉద్దేశంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రపంచ దేశాలన్నీ అందరికీ ఆరోగ్యన్ని అందించాలనే లక్ష్యం చేరుకోవడానికి ప్రపంచ దేశాల ప్రభుత్వాల సమన్వయంతో ఏప్రిల్ 7 వ తేదీన ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సభ్య దేశాలలో నిర్వహిస్తుంది.

ప్రపంచీకరణ ప్రజారోగ్యం

ప్రపంచీకరణ నేపథ్యంలో కార్పోరేట్ ప్రపంచానికి దగ్గరగా జీవిస్తున్న ఆధునిక మానవుడు పోటీ ప్రపంచంలో ఆరోగ్యకరమైన అలవాట్లు మానుకొని మానవీయ విలువలు లేని మాయా ప్రపంచం లో కొట్టుకుపోయి ఆరోగ్యంపట్ల నిర్లక్ష్యం వహించడం వల్ల దీర్ఘకాలిక ప్రాణాంతక రోగాలకు బలై మృత్యువాత పడుతున్నారని పలు ఆరోగ్య వైద్యసర్వేలు వెల్లడిస్తున్నాయి.

ఆరోగ్యం నిర్వచనం ఆరోగ్యం అంటే ఏ రోగం లేకుండా ఉండటం మాత్రమే కాదు ఆరోగ్యం అంటే ఒక సంపూర్ణమైన ఆరోగ్యకరమైన శారీరక మానసిక సామాజిక సాంస్కృతికంగా ఉత్తమ మనుషులుగా ఉండి సాటి వారికి మనుషులకు జీవరాసులకు ప్రాణులకు. ఉపయోగపడటం ఆరోగ్యకరమైన జీవన శైలి శారీరక వ్యాయామము యోగ జీవన శైలి లో భాగం కావాలి. ఆరోగ్యకరమైన జీవన శైలి పాటించక పోవటం వల్ల రోగాలు మన జీవితాలను శాసిస్తున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ 1948లో ప్రజల ఆరోగ్యాన్ని పెంపొందించడానికి ప్రపంచ ప్రజలను వ్యాధుల వారి నుండి సురక్షితంగా ఉంచడానికి బలహీనవర్గాల ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడానికి ఐక్యరాజ్యసమితి స్థాపించిన సంస్థ ప్రపంచంలో ఎవరు ఏ మూల ఉన్నా కూడా వారికి అత్యున్నత ఆరోగ్యం అందించాలని పనిచేస్తుంది. కరోనా వంటి అత్యవసర ఆరోగ్య పరిస్థితుల్లో అన్ని దేశాలకు దిశ నిర్దేశనం చేసి ఆరోగ్య సేవలను సమన్వయ పరిచింది. ప్రస్తుతం ప్రపంచంలోని 194 దేశాలలో ఈ సంస్థ పనిచేస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ 77 వ వార్షకోత్సవం జరుపు కుంటుంది. ఏప్రిల్ 7న ఫ్రాన్స్ లో ఉన్నత స్థాయి సదస్సులో వన్ హెల్త్ సమ్మిట్ జరుగునున్నది . వన్ హెల్త్ పై ప్రపంచ వ్యాప్తంగా కార్యాచరణను ముందుకు తీసుకు వెళ్లడానికి దేశాధినేతలు ప్రభుత్వ అధినేతలు అంతర్జాతీయ సంస్థలు శాస్త్రవేత్తలు పౌరసమాజం యువత స్థానిక భాగస్వామ్యంతో ఒక చోట చేర్చుతుంది. 2026 అంతర్జాతీయ ఆరోగ్య దినోత్సవం థీమ్‌లిప్రపంచం ఆరోగ్య దినోత్సవం థీమ్ ఆరోగ్యం కోసం కలిసి విజ్ఞాన శాస్త్రానికి అండగా నిలబడదాం. మానవులు జంతువులు మొక్కలు మరియు గ్రహం యొక్క ఆరోగ్యాన్ని రక్షించడానికి శాస్త్రీయ సహకార యొక్క శక్తిని చాటి చెప్పే సంవత్సరంగా పేర్కోవడం గమనార్హం .ఆరోగ్యం కోసం ఐక్యంగా విజ్ఞాన శాస్త్రానికి అండగా నిలవండి. ఆరోగ్యం కోసం ఏకంగా విజ్ఞాన శాస్త్రానికి మద్దతుగా నిలబడదాం వన్ హెల్త్ విధానంపై గట్టి దృష్టి సారించడం అనేది ఈ సంవత్సరం థీంగా నిర్ణయించడం జరిగింది. డబ్లు. టీ .వో నినాదం. అందరికీ ఆరోగ్యం. అనే నినాదాన్ని ఎంచుకుంది ప్రపంచ వ్యాప్తంగా ఆరోగ్యం పై అవగాహన పెంచడానికి కృషి చేస్తుంది. భారత దేశం ప్రజారోగ్యంలి భారతదేశంలో దక్షిణ రాష్ట్రాలు కేరళ తమిళనాడు కర్ణాటక ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ మహారాష్ట్రలో ఆరోగ్య సూచీలు ఉత్తర భారతదేశం రాష్ట్రాల కంటే మెరుగ్గా ఉన్నాయి. ఇక్కడ ప్రజల్లో చైతన్యము విద్యా విధానం అందుబాటులో ఉన్న వనరులు కారణంగా చెప్పవచ్చు. ప్రభుత్వం విడుదల చేసిన ఎన్. ఎఫ్. హెచ్ ఎస్ .వి లెక్కల ప్రకారం మన రాష్ట్రంలో 69 మంది ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు. ఆరోగ్యానికి ముఖ్యమైన పైపునీటి సరఫరా సదుపాయం కేవలం 22%మందికి మాత్రమే అంద్బాటులో ఉంది .ఇంకా సురక్షితంగా కానీ పోయి మీద (కట్టెలు' బొగ్గ 'పిడుకలు) ఉపయోగించి వంట చేసుకునే ఇండ్లు 16% ఉన్నాయి .గ్రామీణ ప్రాంతాల్లో 22% ఇళ్లలోని ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో మలమూత్ర విసర్జన చేస్తున్నారు. మహిళల ఆరోగ్య విషయంలో 30% మంది మహిళలకు 18 సంవత్సరాలు నిండకుండానే పెళ్లి అవుతుంది. ఈ వయసులో ప్రత్యుత్పత్తి అవయవాలు పూర్తిగా అభివృద్ధి చెందకుండా గర్భం దాల్చుతున్నారు .దీని వలన నవజాత శిశువుల మరణాల సంఖ్య పెరుగుతుంది. మహిళల్లో 15% మంది పోషకాహార లోపం తో బాధపడుతుంటే 36% మంది అధిక బరువుతో బాధపడుతున్నారు. రెండు సంవత్సరాల లోపువయసు ఉన్న పిల్లలకు 25% టీకాలు సరిగా ఉండడం లేదు. ఐదు సంవత్సరా ల్లోపు ఉన్న పిల్లల్లో 30 శాతం మంది పోషకాహార లోపం తో బాధపడుతున్నారు. పురుషుల్లో ప్రతి ఐదుగురిలోఒకరికి మహిళల్లో ప్రతి పదిమందిలో ఒకరికి అధిక రక్తపోటు ఉంది. ప్రతి పది మందిలో ఒకరికి మధుమేహం ఉంది .ప్రతి ఐదుగురు పురుషుల్లో పొగ తాగడం పొగాకు తినే అలవాటు ఉంది ప్రతి ముగ్గురిలో ఒకరికి మందు తాగే అలవాటు వుందని సర్వేలు చెబుతున్నాయి. ప్రజలకు అందుబాటులో ఆరోగ్య సేవలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలి..ఆరో గ్య ఉప కేంద్రాలు సామాజిక. ఆరోగ్య కేంద్రాలు (కమ్యూనిటీ హేల్త్ సెంటర్స్ ఏరియా ఆసుపత్రులు) ఆరోగ్య సిబ్బందిని నియమించాలి. మౌలిక సదుపాయాలు కల్పించాలి. 24 గంటలు వైద్య ఆరోగ్య సేవలు అందించే కేంద్రాలుగా మార్చాలి. ఆరోగ్య హక్కు హర్షణీయం పెట్టుబడిదారీ విధానం లో ప్రజారోగ్యం కార్పోరేట్ సంస్థలకు లాభం చేకూర్చే మార్కెట్ సరుకుగా మారింది .కరోనా కాలంలో జనాల ప్రాణాలను కాపాడటానికి ఆక్సిజన్ కోసం పడ్డ ఇబ్బందులు చూసి రాజస్థాన్ ప్రభుత్వం తెచ్చిన ఆరోగ్య హక్కు హర్షణీయం. అందరికి ఆరోగ్యం నినాదం. కాకుండా సమగ్ర విధానం కావాలి. మనిషికి సంపూర్ణ ఆరోగ్యం ఉండాలంటే ఆరోగ్యవంతమైన జీవితం గడపాలి. చుట్టూ ఉండే గాలి నీరు నీలం కాలుష్యం చేసే ఫ్యాక్టరీలు ఇండస్ట్రీలు ఉన్నంతకాలం ప్రజలను ఉద్యోగం పేరుతో పోటీ పేరుతో ఎంతో ఆందోళనకు గురిచేసే కార్పొరేట్ సంస్థ ఉన్నంతకాలం అసలు కనీస ఆహారం నివాసం పని ఆరోగ్య సేవలు కల్పించలేని ప్రభుత్వాలు ఉన్నంత కాలం సంపూర్ణ శారీరక మానసిక సామాజిక ఆరోగ్యం సాధ్యపడదు అందుకే ఆరోగ్యమనేది నినాదం గా ఉండి పోకుండా అది సమగ్రమైన విధానంగా అమలుచేయబడాలి. అందరికి ఆరోగ్యం నినాదంనిజం కావాలంటే ప్రభుత్వంసామ్యవాద సమాజం వైపు అడుగులు వేయాలి. ఆరోగ్యం ప్రాథమిక హక్కుగా గుర్తించి అమలు చెయ్యాలి ఆరోగ్య హక్కు అనేది ప్రతిమనిషికి వుండే ప్రాథమిక హక్కు ప్రతి ఒక్కరూ ఏ రకమైన ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఆరోగ్య సేవలు ఎక్కడ కావాలంటే అక్కడ ఎప్పుడు కావాలంటే అప్పుడు పొందే అవకాశం ఉండాలి. ప్రపంచంలో 30 శాతం ప్రజలకి అత్యవసర సేవలు అందుబాటులో లేవు . ప్రతి సంవత్సరం ఆరోగ్యంపై చేసే ఖర్చులతో 20 లక్షల మంది దారిద్రరేఖ దిగువకు జారిపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రాజస్థాన్ ప్రభుత్వం దేశంలో మొట్టమొదటిసారిగా ఆరోగ్య హక్కు చట్టం తేవడం హర్షణీయం . మనిషికి ఈచట్టం కింద వ్యక్తి ఉండే రకరకాల ఆరోగ్య హక్కులను పేర్కొన్నారు. వ్యాధి నిర్ధారణ ఆసుపత్రి వర్గాల నుండి తెలుసుకునే హక్కు అత్యవసర సేవలు పొందటా నికి అందుబాటులో ఉన్నప్రైవేటు ఆసుపత్రిలో ముందస్తు డబ్బులు చెల్లించకుండానే వినియోగించుకునే హక్కు అధిక ప్రమాణాలు తో ట్రీట్మెంట్ ఉచిత రవాణా హక్కు పేషెంట్ మరణించినప్పుడు ఆస్పత్రి ఖర్చులు చెల్లించారా లేదా అనే దాంతో సంబంధం లేకుండా మృతదేహాన్ని కుటుంబ సభ్యులు తీసుకువెళ్లే హక్కు మొదలైనవి ఇందులో కల్పించారు ఈ హక్కులను సంబంధించి న వ్యయాన్ని మొత్తం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది. కార్పొరేట్ ఆస్పత్రుల వ్యతిరేకత కార్పొరేట్ ఆసుపత్రి నిర్వాహకులు ఈ చట్టం పట్ల నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ చట్టం అమలైతే అందరికీ ఆరోగ్యం అనేది నినాదం కాకుండా ఒక విధానంగా కొనసాగుతుంది ప్రజారోగ్యానికి బడ్జెట్ కేటాయించాలి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా ప్రజారోగ్యం మీద బడ్జెట్ ఎక్కువ కేటాయించి మానవ వనరుల సంరక్షణకు సమగ్రమైన ప్రజారోగ్య అభివృధి వ్యూహాలను రూపొందించింది అమలు చెయ్యాలి. నాణ్యమైన మందులు అందుబాటులో ఉంచాలి. డ్రగ్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా నాణ్యమైన మందుల తయారీకి బాధ్యత వహించాలి. నకిలీ మందులు నకిలీ డాక్టర్లను అడ్డుకోవాలి గ్రామాల్లో పట్టణంలోని మురికి వాడల్లో పేద వర్గాల్లో నకిలీ అర్హతలేని వైద్యసేవలు అందిస్తున్న వైద్యులనునకిలీ మందుల తయారిని నకిలీ డాక్టర్లను అడ్డుకోవాలి. మందుల విక్రయాల మీద ప్రభుత్వ నిఘా ఉండాలి. ఫార్మా కంపెనీలు కార్పొరేట్ ఆసుపత్రులు డాక్టర్లు ఏర్పాటు చేసుకున్న షాప్స్. నుండి మందులు కొనకుండా చర్యలు తీసుకోవాలి. మందుల విక్రయాల.మీద ప్రభుత్వ అధికారుల నిఘా వుండాలి. జనరిక్ మందులు అందుబాటులో ఉంచాలి జనరిక్ పేరుతో మాత్రమే మందులు విక్రయించే విధానం అమలు చెయ్యాలి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలి. మెడికల్ కౌన్సిల్ నియంత్రణ ఉండాలి. అనవసరమైన మందులు ఆసుపత్రి వర్గాల నుండి తెలుసుకునే హక్కు అత్యవసర సేవలు పొందటా



నికి అందుబాటులో ఉన్నప్రైవేటు ఆసుపత్రిలో ముందస్తు డబ్బులు చెల్లించకుండానే వినియోగించుకునే హక్కు అధిక ప్రమాణాలు తో ట్రీట్మెంట్ ఉచిత రవాణా హక్కు పేషెంట్ మరణించినప్పుడు ఆస్పత్రి ఖర్చులు చెల్లించారా లేదా అనే దాంతో సంబంధం లేకుండా మృతదేహాన్ని కుటుంబ సభ్యులు తీసుకువెళ్లే హక్కు మొదలైనవి ఇందులో కల్పించారు ఈ హక్కులను సంబంధించి న వ్యయాన్ని మొత్తం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది. కార్పొరేట్ ఆస్పత్రుల వ్యతిరేకత కార్పొరేట్ ఆసుపత్రి నిర్వాహకులు ఈ చట్టం పట్ల నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ చట్టం అమలైతే అందరికీ ఆరోగ్యం అనేది నినాదం కాకుండా ఒక విధానంగా కొనసాగుతుంది ప్రజారోగ్యానికి బడ్జెట్ కేటాయించాలి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా ప్రజారోగ్యం మీద బడ్జెట్ ఎక్కువ కేటాయించి మానవ వనరుల సంరక్షణకు సమగ్రమైన ప్రజారోగ్య అభివృధి వ్యూహాలను రూపొందించింది అమలు చెయ్యాలి. నాణ్యమైన మందులు అందుబాటులో ఉంచాలి. డ్రగ్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా నాణ్యమైన మందుల తయారీకి బాధ్యత వహించాలి. నకిలీ మందులు నకిలీ డాక్టర్లను అడ్డుకోవాలి గ్రామాల్లో పట్టణంలోని మురికి వాడల్లో పేద వర్గాల్లో నకిలీ అర్హతలేని వైద్యసేవలు అందిస్తున్న వైద్యులనునకిలీ మందుల తయారిని నకిలీ డాక్టర్లను అడ్డుకోవాలి. మందుల విక్రయాల మీద ప్రభుత్వ నిఘా ఉండాలి. ఫార్మా కంపెనీలు కార్పొరేట్ ఆసుపత్రులు డాక్టర్లు ఏర్పాటు చేసుకున్న షాప్స్. నుండి మందులు కొనకుండా చర్యలు తీసుకోవాలి. మందుల విక్రయాల.మీద ప్రభుత్వ అధికారుల నిఘా వుండాలి. జనరిక్ మందులు అందుబాటులో ఉంచాలి జనరిక్ పేరుతో మాత్రమే మందులు విక్రయించే విధానం అమలు చెయ్యాలి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలి. మెడికల్ కౌన్సిల్ నియంత్రణ ఉండాలి. అనవసరమైన మందులు అధిక ఖరీదు వున్న మందులు రాయకుండా మెడికల్ కౌన్సిల్ జాతీయ విధానాన్ని అమలు చేయాలి. ఉచిత ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలి. గ్రామ పంచాయితీ లలో వైద్య ఆరోగ్య సిబ్బంది అంగన్వాడీ మహిళా సంఘాలు ఆరోగ్య కార్యకర్తలు ప్రతి వారం ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు ఆరోగ్య సూత్రాల పట్ల అవగాహన కల్పించాలి. వైద్య ఆరోగ్య రంగాన్ని ప్రాధాన్య రంగంగా గుర్తించాలి. ప్రభుత్వం ఉచిత వైద్యం ఉచిత విద్య ను ప్రాధాన్య రంగంగా ఎంపిక చేసుకొని అభివృధి పరచాలి ప్రజారోగ్యంతోనే మానవ మనుగడకుసమగరమైన వైద్య ఆరోగ్య అభివృద్ధి వ్యూహాలను రూపొందించి ప్రభుత్వం తగు కార్యాచరణతో ఆరోగ్య భారత్ అవతరణకు ఉపక్రమించాలి.

*నేదునూరి కనకయ్య అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం. మాజీ కరెస్పాండెంట్ జస్టిస్ కుమారయ్య లా కాలేజ్ కరీంనగర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ కుమారయ్య 1969 1971)*

# కరవు రహిత రాష్ట్రమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి





**వెంకటాపురం చెరువును పరిశీలించిన డోన్ శాసనసభ్యులు**

**నీటి భద్రతపై 100 రోజుల ప్రత్యేక కార్యాచరణ**

**భూగర్భ జలాల పెంపునకు సాగునీటి సంఘాలు కృషి చేయాలి**

**పల్లె వెలుగు -డోన్**

రాష్ట్రాన్ని కరవు రహితంగా తీర్చిదిద్ది, ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు 'నీటి భద్రత – సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన డోన్ మండలంలోని వెంకటాపురం చెరువును సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ండ్లు పడిన చోట మరమ్మతుల అవసరాలపై ఎమ్మెల్యే అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఈ ప్రాంతంలో భూగర్భజలాల స్థితిగతులపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నీటి భద్రత బలోపేతమైతేనే వ్యవసాయం, పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధి సాధ్యమవుతాయని స్పష్టం చేశారు. భూగర్భ జలాల పెంపునకు స్పష్టమైన లక్ష్యాలు భూగర్భ జలాల మట్టాన్ని గణనీయంగా పెంచేందుకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను ఎమ్మెల్యే ఈ సందర్భంగా వివరించారు: వేసవికి ముందు: భూగర్భ జలాలు 6 మీటర్ల లోపలే అందుబాటులో ఉండాలి. వర్షాకాలం ముగిసేసరికి: ఈ లోతును 3 మీటర్లకు చేర్చేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలి. 100 రోజుల యాక్షన్ ప్లాన్ రాష్ట్రవ్యాప్తంగా నీటి సంరక్షణ కోసం ప్రభుత్వం 100 రోజుల ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందించిందని ఎమ్మెల్యే తెలిపారు. ఇందులో భాగంగా ముఖ్యంగా: వాటర్ బడ్జెట్ & వాటర్ ఆడిట్: నీటి వినియోగం, లభ్యతపై శాస్త్రీయ అంచనా. పునరుద్ధరణ పనులు: చెరువులు, కాల్వలు, చెక్ డ్యాంల మరమ్మతులు. రీచార్జ్ పద్ధతులు: భూగర్భ జలాలు పెరిగేలా ఇంకుడు గుంతలు, రీచార్జ్ స్ట్రక్చర్లపై దృష్టి. సాగునీటి సంఘాల పాత్ర కీలకం స్థానిక సాగునీటి సంఘాలు కేవలం పనులకే పరిమితం కాకుండా, నీటి సంరక్షణను ఒక సామాజిక బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. చెరువుల పునరుద్ధరణ ద్వారా సాగునీటి లభ్యత పెరిగి, తద్వారా ప్రాంతీయ వ్యవసాయోత్పత్తి మెరుగుపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల సహకారం, అధికారుల సమన్వయంతో డోన్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నీటి సంరక్షణ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి బోయ కార్పొరేషన్ డైరెక్టర్ వలసల రామకృష్ణ, సలింద్ర శ్రీనివాసులు నీటి పారుదల శాఖ అధికారులు, సాగునీటి సంఘాల ప్రతినిధులు, స్థానిక నాయకులు రైతులు పాల్గొన్నారు.

# వన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

**పెండింగ్లో ఉన్న క్లెయిమ్ ల నిధులను విడుదల చేయాలి సిఐటియు.**






**ఆదోని (పల్లె వెలుగు):**

ఈరోజు స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని. సిఐటియు ఆధ్వర్యంలో ఏసీఎల్, వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు తిప్పన్న పీఎస్ గోపాల్. మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు 2020 నుంచి అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నాయని అన్నారు. ఇప్పటికే 7 సంవత్సరాల నుండి భవన నిర్మాణ కార్మికులు వివాహ, ప్రసూతి, సాధారణ మరణము, యాక్సిడెంట్ మరణము, పిల్లలకి స్కాలర్షిప్లు తదితర క్లైములు రాష్ట్రవ్యాప్తంగా చాలామందికి పెండింగ్లో ఉన్నాయని వీటిని వెంటనే కూటమి ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గతంలో మాదిరిగా బిల్డింగ్ రంగంలో పనిచేస్తున్న బేల్దారు సెంట్రింగ్ కార్పెంటర్ పెయింటింగ్ తదితర కార్మికులకు వెంటనే సంక్షేమ బోర్డును పునరుద్ధరిలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు భవన నిర్మాణ కార్మికుల సమస్యలను వెంటనే పై అధికారులు పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగేంద్ర వెంకటేశు ఆదామ్ గిడ్డయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే గ్రామాల్లో అందరికీ ఉపాధి పనులు కల్పించాలి

**అర్హులైన వారందరికీ పెన్షన్లు మరియు ఇల్లు మంజూరు చేయాలి. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక గ్రామీణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో. ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం.**

**ఆదోని (పల్లె వెలుగు):**





ఆదోని మండలంలో ఉపాధి హామీ కూలీలకు అందరికీ తక్షణమే పనులు కల్పించాలని, ముఖ హాజరు రద్దు చేయాలని, అర్హులైన వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు, పెన్షన్లు మంజూరు చేయాలని, అర్హత కలిగిన వాళ్ళందరికీ ఇల్లు మంజూరు చేసి పెండింగ్ లో ఉన్న వారికి ఇంటి బిల్లులు ఇవ్వాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక, గ్రామీణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు.ధర్నాకు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి రామాంజనేయులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే లింగన్న మాట్లాడుతూ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి విబి గ్రాంజీ పథకాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెచ్చిందని దీనివల్ల కూలీలకు చేయడానికి పనులు దొరకడం లేదని విమర్శించారు. గతంలో వందలాది రకాల పనులను గుర్తిస్తే ప్రస్తుతం కేవలం 20 రకాల పనులకు మాత్రమే అవకాశం ఉందని దీనివల్ల అందరికీ పనులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. అందుకే అందరికీ పని కల్పించలేని విబి గ్రాంజీ పథకాన్ని రద్దు చేయాలని, మహాత్మా గాంధీజాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించి అందరికి పనులు కల్పించాలని డిమాండ్ చేశారు.అలాగే గత నాలుగు సంవత్సరాలుగా గత వైసిపి ప్రభుత్వం ప్రస్తుత ఇండియా ప్రభుత్వం రెండు కొత్త పెన్షన్లు ఇవ్వలేదని, దీంతో చాలామంది అర్హత కలిగిన వృద్ధులు మరియు వితంతువులు, వికలాంగులు, కొత్త పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్నారని కానీ ప్రభుత్వం మాత్రం కాలయాపన చేస్తూ వారికి అన్యాయం చేస్తుందన్నారు. ఈ పెన్షన్ల సమస్యల పై గ్రామాల్లో కొచ్చే ప్రజాప్రతినిధులను నిలదీయాలని వారు పిలుపునిచ్చారు.అలాగే ఇళ్ళ నిర్మాణం కోసం వందలాదిమంది దరఖాస్తు చేసుకున్నప్పటికీ, కేవలం గ్రామానికి 10 కి మించి ఇల్లు మంజూరు చేయడం లేదని దీంతో చాలామంది లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకొని లబోదిబోమంటున్నారని విమర్శించారు. కావున తక్షణమే అర్హులైన వారందరికీ పేదలకు ఇల్లు మంజూరు చేసి ఇంటి వయానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే గతంలో ఇల్లు నిర్మించుకున్న వారికి వివిధ స్థాయిలో బిల్లులు బకాయిలు ఉన్నాయని వాటిని తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో నాగరాజు స్వామి అందజేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి అయ్యప్ప వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గోవిందు, లక్ష్మన్న, కర్ణ, కమల్నాథ్, తిమ్మప్ప, చిన్న బుడ్డి వెంకటేష్, రైతు సంఘం మండల నాయకులు హనుమంత్ రెడ్డి కెవిపిఎస్ మండల కార్యదర్శి తిక్కప్ప కెవిపిఎస్ నాయకులు పరమేష్, మరియు వివిధ గ్రామాల వ్యవసాయ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముందస్తు అడ్మిషన్ల అరికట్టాలి

**విద్యను వ్యాపారంగా మారుస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు.**

**ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి.**

**డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ (డి.ఎస్.ఎఫ్) నాయకులు డిమాండ్.**







**ఆదోని (పల్లె వెలుగు):**

ఈరోజు ఆదోని పట్టణంలో స్థానిక డి ఎస్ ఎఫ్ ఆఫీసు నందు పత్రికా విలేకరుల సమావేశంలో డి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ధనాపురం రాష్ట్ర కార్యదర్శి బాలు మాట్లాడుతూ ఆదోని పట్టణంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో అక్రమంగా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వచ్చే అకాడమిక్ అడ్మిషన్లు ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న పాఠశాలలు గుర్తింపు రద్దు చేయాలి. విద్యార్థులకు, తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి ముందస్తుగా అడ్మిషన్లు నిర్వహిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి. జిల్లా విద్యాశాఖ అధికారులు ఇప్పటికైనా కళ్లు తెరిచి ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న ఆ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి. అని డి ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘంగా డిమాండ్ చేస్తున్నాము. వచ్చే అకాడమీ కేర్ అడ్మిషన్లు ఏ విధంగా ముందస్తుగానే నిర్వహిస్తారని డి ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘంగా ప్రశ్నిస్తున్నాము... ఇలాగే కొనసాగితే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తాం.ఏ పాఠశాల అయితే ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్నారో ఆ పాఠశాలల ముందు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఉన్నత విద్యాశాఖ అధికారులకు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో డి.ఎస్.ఎఫ్ నాయకులు మహేష్, అరవింద్, విక్రమ్, హనుమేష్, రమణ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

**సూర్యాపేట టౌన్ ఏప్రిల్ 06 (పల్లె వెలుగు):**



సూర్యాపేట పట్టణంలోని 10వ వార్డు కుప్పిరెడ్డి గూడెంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మేప్మా) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మున్సిపల్ కమిషనర్ సిహెచ్ హన్మంతరెడ్డి రెడ్డితో కలిసి ప్రారంభించిన ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ,మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది ఈ సందర్భంగా రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర అందించాలి, మహిళా సంఘాలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో అప్పటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వైస్సార్, ఆర్డీఆర్ గార్ల ఆలోచన మేరకు ప్రతీ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహించడానికి క్వింటాకు 500 బోనస్ అందిస్తున్నట్లు గుర్తు చేశారు. రైతులకు ఉచిత కరెంట్, రుణ మాఫీ, రైతు భరోసా, 500 బోనస్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు.దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని తెలిపారు. అందుకోసమే రాష్ట్రంలో సన్నాలు పండించే రైతులను ప్రోత్సహస్తుందని అన్నారు. దీనివల్ల మన రైతుల వద్దనే సన్నాలు కొని మళ్ళీ మనకే సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

# క్షయ రహిత గ్రామంగా భోజనం




**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 6:**

క్షయ రహిత గ్రామంగా భోజనం గ్రామం చరిత్ర పు టలకెక్కింది. టీవీ రహిత గ్రామాలే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు టీవీ ముక్త్ పంచాయతీ కార్యక్రమం ద్వారా గ్రామాలను టీవీ రహిత గ్రామాలుగా ఎంపిక చేస్తూ ఉంది. నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు మండల పరిధిలోని భోజనం గ్రామం టీబీ రహిత గ్రామంగా ఎంపికైంది. కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో టీవీ రహిత గ్రామపంచాయతీలకు అవార్డుల ప్రధాన ఉత్సవం చేశారు. సోమవారం నంద్యాలలోని కలెక్టర్ కార్యాలయంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ క్షయ వ్యాధి నివారణ జిల్లా అధికారి శారద బాయి అవార్డులను అందజేశారు. ఇందులో భాగంగా భోజనం గ్రామపంచాయతీ కార్యదర్శి చంద్ర నాయక్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

# అంజద్ భాష సిద్ధికి సేవలు చిరస్మరణీయం

**ఖతీబ్ అబ్దుల్ మజీద్ అరీఫ్ బఖవీ.**





**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

ఉపాధ్యాయునిగా అంజద్ భాష సిద్ధికి అందించిన సేవలు ఎంతో అభినందనీయమని, అవి చిరస్మరణీయంగా నిలిచిపోతాయని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఖతీబ్ అబ్దుల్ మజీద్ అరీఫ్ బఖవీ పేర్కొన్నారు. ఉర్దూ ఉపాధ్యాయునిగా సుదీర్ఘ కాలం సేవలు అందించి పదవీ విరమణ చేసిన అంజద్ భాష సిద్ధికిని స్థానిక కుబ్రా మసీదులో కలిసిన ఖతీబ్ అబ్దుల్ మజీద్ అరీఫ్ బకావీ ప్రశంస పత్రాన్ని అందించి పూల మాలలతో సత్కరించి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయన మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని ఇమాముల సంక్షేమానికి అంజద్ భాష సిద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. రాబోయే రోజుల్లో జమియతే ఉలేమా హింద్ తరుపున మరింత సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఇమామ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# మణికంఠపురంలో మీ ఇంటికి మీ డాక్టర్

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 6:**



బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఈర్న పాడు గ్రామానికి సమీపంలో ఉన్న మణికంఠపురంలో సోమవారం నాడు మీ ఇంటికి మీ డాక్టర్ కార్యక్రమాన్ని చేపట్టారు. రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం నంద్యాల జిల్లాలోని మొదటిసారిగా ఈనెల 2న బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారపు రెడ్డి కుంట చెంచుగూడెంలో ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా మణికంఠ పురంలో డాక్టర్ కమలాకర్ ఫార్మసిస్టు రవివర్మ నర్సు సుజాత సుధాకర్ తదితరులు సందర్శించారు. అక్కడి ప్రజలను పరీక్షించి 70 మందికి అవసరమైన మందులను మాత్రలను పంపిణీ చేశారు. తర్వాత వీరంతా నాయుని చెరువు చెంచుగూడెం ను సందర్శించారు. గూడెంలో ఐదారు మందే ఉండటంతో వారిని పరీక్షించారు. ఓ గర్భవతి మహిళను పరిశీలించి ఆమెకు అవసరమైన మందులను పంపిణీ చేశారు.

# డోన్ మున్సిపాలిటీలో రికార్డు స్థాయి ఆస్తి పన్ను వసూలు: సిబ్బందిని అభినందించిన ఎమ్మెల్యే కోట్ల





**పల్లె వెలుగు -డోన్**

డోన్ మున్సిపాలిటీ చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో ఆస్తి పన్నులు వసూలు కావడం పట్ల డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ శ్రీ ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక అభినందన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ ఏడాది మున్సిపాలిటీలో మునుపెన్నడూ లేని విధంగా 4 కోట్ల 10 లక్షల ఆస్తి పన్ను విజయవంతంగా వసూలైంది. ఈ ఘనత సాధించిన మున్సిపల్ సిబ్బందిని ప్రోత్సహిస్తూ ఎమ్మెల్యే సమక్షంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ప్రజా సేవలో నిజాయితీ: సిబ్బంది కట్టుదిట్టమైన పనితీరును ప్రశంసిస్తూ, భవిష్యత్తులో కూడా ఇదే నిజాయితీతో ప్రజా సేవలో ముందుకు సాగాలని ఎమ్మెల్యే సూచించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించడం, క్రమశిక్షణతో పని చేయడం వల్లే ఈ అసాధ్యమైన రికార్డు సాధ్యమైందని ఆయన కొనియాడారు. కార్మికులకు అండగా.. పండ్ల పంపిణీ కేవలం పన్నుల వసూళ్లే కాకుండా, ప్రజా ఆరోగ్యం కోసం నిరంతరం శ్రమిస్తున్న క్షేత్రస్థాయి సిబ్బందిపై కూడా ఎమ్మెల్యే తన ఉదారతను చాటుకున్నారు. మండుతున్న వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, మున్సిపల్ వర్కర్లకు ఎమ్మెల్యే స్వహస్తాలతో సెమీ ఆర్గానిక్ పండ్లను పంపిణీ చేశారు. తీవ్రమైన ఎండలను సైతం లెక్కచేయకుండా ప్రజల ఆరోగ్యం కోసం కష్టపడుతున్న కార్మికుల సేవలు అమూల్యమైనవి. వారికి అండగా ఉండటం మన బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి బోయ కార్పొరేషన్ డైరెక్టర్ వలసల రామకృష్ణ,సలీంద్ర శ్రీనివాసులు,మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్, వివిధ విభాగాల అధికారులు, మున్సిపల్ సిబ్బంది కార్మికులు పాల్గొన్నారు.

# డోన్ పట్టణాభివృద్ధిపై ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ రెడ్డి కీలక సమీక్ష





**అధికారులు, ఇంజనీరింగ్ విభాగంతోలి**

**మున్సిపల్ కార్యాలయంలో సమావేశం**

**పనుల్లో నాణ్యత పాటించాలి గడువులోగా పూర్తి చేయాలి: ఎమ్మెల్యే ఆదేశం**

**పల్లె వెలుగు -డోన్**

డోన్ పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి మున్సిపల్ అధికారులతో కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది, మున్సిపల్ అధికారులతో కలిసి పట్టణంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల పురోగతిని ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలో కొనసాగుతున్న కింది అంశాలపై ఎమ్మెల్యే సుదీర్ఘంగా చర్చించారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా జరుగుతున్న రోడ్ల విస్తరణ పనులు. ఆధునిక డ్రైనేజీ వ్యవస్థ, మురుగు నీటి శుద్ధి ప్లాంట్ల ఏర్పాటు. పట్టణంలో పచ్చదనం పెంపొందించే కార్యక్రమాలు శానిటేషన్ మెరుగుదలపై వివిధ కాలనీల్లో నిలిచిపోయిన ప్రాజెక్టులను వెంటనే పునరుద్ధరించాలని సూచించారు. నాణ్యత విషయంలో రాజీ వద్దు సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని అధికారులను హెచ్చరించారు. ప్రతి పనిలోనూ నాణ్యత ఉండాలి, నిర్దేశించిన సమయానికే పనులు పూర్తి కావాలి. ప్రభుత్వ నిధులు దుర్వినియోగం కాకుండా పారదర్శకంగా పనులు జరిగేలా చూడాల్సిన బాధ్యత అధికారులదే అని స్పష్టం చేశారు. భవిష్యత్ ప్రణాళికలు రానున్న కాలంలో పట్టణ జనాభా అవసరాలకు అనుగుణంగా కొత్త ప్రాజెక్టుల రూపకల్పనపై కూడా ఈ సమావేశంలో చర్చించారు. అభివృద్ధి కార్యాచరణలో వేగం పెంచి, డోన్ పట్టణాన్ని ఆదర్శవంతంగా మార్చేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వాల్మీకి బోయ కార్పొరేషన్ డైరెక్టర్ వలసల రామకృష్ణ,సలీంద్ర శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్, ఇంజనీరింగ్ అధికారులు ఇతర విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి జెండా దేశ ప్రజలకు అండ: యువమోర్చా మండల అధ్యక్షులు శివకేశవ

**పల్లె వెలుగు -ప్యాపిలి**



భారతీయ జనతా పార్టీ జెండా దేశ ప్రజలకు కొండంత అండ అని నంద్యాల జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు కేసీ మద్దిలేటి, ప్యాపిలి మండల బిజెపి అధ్యక్షులు కేబి. దామోదర్ నాయుడు, యువమోర్చా మండల అధ్యక్షులు శివకేశవ అన్నారు. బిజెపి 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్యాపిలి పట్టణంలో పార్టీ శ్రేణులు వేడుకలను ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా యువమోర్చా అధ్యక్షులు శివకేశవ ఆధ్వర్యంలో పట్టణంలో మొట్టమొదటిసారిగా బిజెపి జెండా కట్టను ఏర్పాటు చేసి, పతాకావిష్కరణ గావించారు. అభివృద్ధి పథంలో భారత్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శివకేశవ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకుంటున్న విప్లవాత్మక నిర్ణయాల వల్ల నేడు దేశం అభివృద్ధిలో ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలుస్తోందని కొనియాడారు. అమరావతి రాజధాని నిర్మాణంతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం మరువలేనిదని గుర్తుచేశారు.ప్యాపిలి పట్టణంతో పాటు జలదుర్గం వంటి గ్రామాలలో బిజెపి జెండాను ఆవిష్కరించడం గర్వించదగ్గ విషయమని, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని పేర్కొన్నారు. అనంతరం ప్యాపిలి, జలదుర్గం గ్రామాల్లో పార్టీ జెండాలను ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు మరియు మోడీ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను పార్టీ కార్యాలయాలకు ధారాదత్తం చేస్తారా

లీజుల పేరుతో ఆక్రమణలు సాగిస్తే సహించం.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంలో లేని చిత్తశుద్ధి పార్టీలకెందుకు?.

సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు ధ్వజం.

పల్లె వెలుగు నంద్యాల రూరల్.

రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నేతలు ప్రజా ప్రయోజనాల కోసం ఉన్న ప్రభుత్వ భూములను పార్టీ కార్యాలయాల పేరుతో లీజులకు తీసుకోవడం దుర్మార్గమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ విమర్శించారు. సోమవారం సాయిబాబా నగర్‌లోని సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నంద్యాల జిల్లా ఏర్పడి నాలుగేళ్లు పూర్తవుతున్న తరుణంలో, నాడు వైఎస్సార్సీపీ ప్రభుత్వం వ్యవసాయ పరిశోధన సంస్థ భూములను కలెక్టరేట్, మెడికల్ కాలేజీ కోసం తీసుకున్నప్పుడు ప్రస్తుత మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్ తీవ్రంగా వ్యతిరేకించారని వారు గుర్తు చేశారు. నాడు ప్రతిపక్ష నేతగా ప్రశ్నించిన ఫరూక్, నేడు అధికారంలోకి రాగానే మార్కెట్ యార్డుకు చెందిన రెండెకరాల భూమిని ఏడాదికి కేవలం వెయ్యి రూపాయల లీజుతో టీడీపీ జిల్లా కార్యాలయం కోసం తీసుకోవడం దుర్మార్గమన్నారు. గతంలో వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ రెడ్డిని విమర్శించిన మీరు, ఈరోజు అదే బాటలో ఎలా వెళ్తారని ప్రశ్నించారు. ఈ విషయం మీద ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించు కోవాలన్నారు. మార్కెట్ యార్డ్ భూములకు సంబంధించి గోస్పాడు మండలం యాళ్లూరు గ్రామానికి చెందిన రైతు ఇప్పటికే కోర్టును ఆశ్రయించారని, నూనెపల్లె గ్రామానికి చెందిన భూమిని ఎలా తీసుకుంటారని వారు నిలదీశారు. ఇటీవలే చాబోలు, రైతునగరం వంటి గ్రామాల్లోనూ నాయకులు ప్రభుత్వ భూములను ఆక్రమించారని ఆరోపించారు. పార్టీ కార్యాలయాల కోసం జీఓలు తెచ్చుకోవడంలో ఉన్న ఉత్సాహం పేదల ఇళ్ల స్థలాలపై ఎందుకు లేదని ప్రశ్నించారు. టీడీపీ ప్రభుత్వం ఏర్పడి రెండు




సంవత్సరాలు గడుస్తున్నా ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, గత ప్రభుత్వంలో గుర్తించిన 13 వేల మంది ఇళ్లు లేని పేదలను నేటికీ పట్టించుకోలేదన్నారు. ఎన్నికల హామీలో ఇచ్చిన 2 సెంట్ల స్థలం, ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయల సాయం ఇప్పటికీ నెరవేర్చలేదన్నారు. గత నెలలో పట్టణ పేదల కోసం మంత్రి ఫరూక్ కార్యాలయాన్ని ముట్టడించామని గుర్తు చేస్తూ, వెంటనే పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, లేని పక్షంలో నిరుపేదలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో నంద్యాల జిల్లా 23వ స్థానంలో ఉండటం అధికారుల బాధ్యతారాహిత్యమేనని వారు పేర్కొన్నారు. కేవలం కలెక్టర్ వద్దకు వచ్చే అర్జీలు మాత్రమే పరిష్కారం అవుతున్నాయని, మిగిలిన జిల్లా స్థాయి అధికారులు సమస్యలను పరిష్కరించడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు జి నాగరాముడు. సిపిఐ జిల్లా సమితి సభ్యుడు డి శ్రీనివాసులు.జి. లక్ష్మీదేవి, భూమని శ్రీనివాసులు.. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి నగర్ లో బిజెపి జండా ఆవిష్కరణ





బిజెపి జెండా ఆవిష్కరణ చేసిన మాజీ కౌన్సిలర్ లలితమ్మ .

ఆదోని (పల్లె వెలుగు):

ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డు అమరావతి నగర్ కాలనీలో భారతీయ జనతా పార్టీ జెండా పుట్టినరోజు కార్యక్రమాన్ని మాజీ కౌన్సిలర్ వెల్లాలి లలితమ్మ చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ లలితమ్మ మాట్లాడుతూ అమరావతి నగర్ కాలనీలో ఇరవై సంవత్సరాల క్రితం భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగేదని కొంత మంది స్వార్థపర రాజకీయ శక్తులు అమరావతి నగర్ కాలనీలో చేరుకోవడం వలన భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఆగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.మేము భారతీయ జనతా పార్టీ లో చేరిన వెంటనే అమరావతి నగర్ కాలనీలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు.అమరావతి నగర్ కాలనీ దినదినాభివృద్ధి చెందాలి అంటే అమరావతి నగర్ కాలనీలో భారతీయ జనతా పార్టీ జెండా రెపరెపలాడాలని లలితమ్మ ఆకాంక్ష వెల్లడిచేసారు. ఆదోనిలో ప్రజలందరూ కలిసి డాక్టర్ పివి పార్థసారథి ఎమ్మెల్యే గా గెలిపించి భారతీయ జనతా పార్టీ ఆదరించడం వలన ఆదోని మున్సిపాలిటీ పరిధిలో దాదాపు 10 కోట్ల రూపాయల పనులు అలాగే కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ నుండి పల్లెల్లో దాదాపు 16 కోట్ల రూపాయల నిధులతో రోడ్లు డ్రైనేజీలు వేయించడం జరిగిందని లలితమ్మ వివరించారు.కాబట్టి అభివృద్ధి అనేది ఒక్క భారతీయ జనతా పార్టీతోనే సాధ్యం అవుతుంది కాబట్టి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించాలని లలితమ్మ ఆదోని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సౌత్ జోన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు మహబూబ్ బాషా, సౌత్ జోన్ బిజెపి మండల ఉపాధ్యక్షురాలు నూర్జహాన్, సౌత్ జోన్ బిజెపి సెక్రటరీ పరుశురాం రాముడు మొదలైన బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు







టిడిపి నాయకులు

ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 6

ఎమ్మిగనూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మరియు కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేస్తూ జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. యువ నాయకత్వంతో ఎమ్మిగనూరు నియోజకవర్గ అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా గుర్తింపు పొందారని నాయకులు పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమం మరియు ప్రజాసేవ లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఆయనకు ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కర్నూలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్ , మాచాని శివశంకర్, బందే నవాజ్ ,మండల మరియు పట్టణ కమిటీ సభ్యులు, క్లస్టర్, యూనిట్, బూత్ నాయకులు, వార్డ్ ఇన్‌చార్జీలు, స్థానిక




నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు: జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి

అర్జీదారులకు ఇచ్చే ఎండార్స్‌మెంట్లు స్పష్టంగా ఉండాలి.

గడువు ముగిసే వరకు వేచి చూడొద్దు.. తక్షణమే స్పందించండి.

పనిలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు.

వినతుల పరిష్కార వేదికలో అధికారులకు కలెక్టర్ ఆదేశం.





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ఏమాత్రం నిర్లక్ష్యం వహించకూడదని, ప్రజల నుంచి వచ్చే ప్రతి అర్జీపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఆదేశించారు. సోమవారం కర్నూలు కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో ఆమె స్వయంగా ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఎండార్స్‌మెంట్లు అర్థవంతంగా ఉండాలి ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. పిటిషనర్లకు ఇచ్చే సమాధానాలు (ఎండార్స్‌మెంట్లు) అస్పష్టంగా ఉండటం వల్ల ప్రజల్లో సంతృప్తి శాతం తగ్గుతోందని అసహనం వ్యక్తం చేశారు. "సమస్య పరిష్కారం కాకపోతే దానికి గల కారణాలను పిటిషనర్లకు అర్థమయ్యేలా వివరించాలి. ముఖ్యంగా రెవెన్యూ, సర్వే శాఖల అధికారులు ఈ విషయంలో మరింత బాధ్యతగా వ్యవహరించాలి" అని స్పష్టం చేశారు. చివరి నిమిషం దాకా ఆగకండి చాలామంది అధికారులు గడువు ముగిసే చివరి రోజుల్లో హడావుడిగా ఫైళ్లను పరిష్కరిస్తున్నారని, ఈ ధోరణి మార్చుకోవాలని కలెక్టర్ సూచించారు. ఫిర్యాదు అందిన మొదటి రోజే దానిని పరిశీలించి, వెంటనే బాధితులతో మాట్లాడి పరిష్కార మార్గాలు అన్వేషించాలన్నారు. రీ-ఓపెన్ అయ్యే కేసుల సంఖ్యను పూర్తిగా తగ్గించాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు. విధుల్లో అలసత్వం ప్రదర్శించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని కలెక్టర్ హెచ్చరించారు. ఐదుగురు పిటిషనర్లకు సంబంధించి సర్వే పూర్తి చేసినప్పటికీ, వారికి సర్టిఫికేట్లు ఇవ్వడంలో జాప్యం చేసిన ఒక సర్వేయర్‌పై క్రమశిక్షణ చర్యల్లో భాగంగా ఇంక్రిమెంట్లు కట్ చేసినట్లు ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, డీఆర్వో సి. వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడీ చిరంజీవి మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచాలి: కలెక్టర్ డా. ఏ. సిరి

రాబోయే 100 రోజుల్లో నీటి వనరుల పునరుద్ధరణకు పక్కా ప్రణాళిక.

భూగర్భ జలాల పెంపే లక్ష్యంగా 'నీటి భద్రత' కార్యక్రమం.

శకునాలమ్మ చెరువు పూడికతీత పనులను ప్రారంభించిన కలెక్టర్.

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో



జిల్లాలోని కాలువలు, చెరువులు, ఫీడర్ ఛానెల్స్‌లో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచి, ప్రతి వర్షపు చుక్కను ఒడిసిపట్టేలా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఆదేశించారు. సోమవారం ఓర్వకల్లు మండలం శకునాల గ్రామంలోని మైనర్ ఇరిగేషన్ ట్యాంక్ వద్ద 'నీటి భద్రత – సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమంలో భాగంగా ఆమె పూడికతీత పనులను ప్రారంభించారు. 100 రోజుల కార్యాచరణ ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో భూగర్భ జల మట్టాలను పెంచేందుకు రాబోయే 100 రోజులకు సంబంధించి ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. గ్రామ, మండలాల వారీగా ఉన్న చెరువులు, కాలువలు, ఫీడర్ ఛానెల్స్‌ను గుర్తించి, వాటి నీటి ప్రవాహానికి ఉన్న అడ్డంకులను తొలగించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని వివరించారు. శకునాలమ్మ చెరువుకు పునర్వైభవం. ఉపాధి హామీ పథకం కింద శకునాలమ్మ చెరువును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. చెరువు పూడిక తీయడంతో పాటు, ఫీడర్ ఛానల్ (వంక)ను శుభ్రం చేసి నీరు సాఫీగా చెరువులోకి వచ్చేలా పునరుద్ధరణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. దీనివల్ల చుట్టుపక్కల ప్రాంతాల్లో నీటి వనరులు మెరుగుపడి రైతులకు మేలు జరుగుతుందన్నారు. సమిష్టి బాధ్యతగా నీటి సంరక్షణ. నీటి సంరక్షణ అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, సాగునీటి సంఘాలు, స్థానిక ప్రజలు కూడా భాగస్వాములు కావాలని కలెక్టర్ కోరారు. వర్షపు నీటిని భూమిలోకి ఇంకించడం ద్వారా భవిష్యత్తులో సాగు, తాగునీటి ఎద్దడి లేకుండా చూడవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మైనర్ ఇరిగేషన్ డీఈ బ్రహ్మానంద రెడ్డి, ఏఈ రియాజ్, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు అధికారులు పాల్గొన్నారు.

# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 80 ఫిర్యాదులు





**విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిదిలో న్యాయం చేస్తాం.**

**ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ.**

**జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్.**

**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఫిర్యాదిదారుల నుంచి 80 ఫిర్యాదులను స్వీకరించారు.( ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ స్వయంగా మాట్లాడి ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలని,ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులలో కొన్ని.... 1).25-03-26 తేదీన నంద్యాల నుండి అనంతపురం వెళ్ళుటకు నంద్యాలలో బస్సులు ఎక్కడం జరిగింది. బస్సులో ఎక్కువ రద్దీ ఉండడంతో బంగారు నగలతో ఉన్న బ్యాగు డ్రైవర్ వెనక సీట్ లో కూర్చున్న ఇద్దరు మహిళలు ఇవ్వడం జరిగింది. కొన్ని నిమిషాల్లో మేము వెంటనే వాటిని తీసుకున్నాము. కానీ మేము ధర్మవరం వెళ్లి చూడగా బ్యాగ్ లోని పర్సులో బంగారం నగలు కనపడటం లేదు కావున పోయిన మా బంగారు నగలని కనిపెట్టి మాకు న్యాయం చేయాలని నంద్యాల పట్టణానికి చెందిన సాయి చైతన్య జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 2).నాకు ఉద్యోగం ఇప్పిస్తానని నా వద్ద నుండి రెండు లక్షల రూపాయలు తీసుకొని ఉద్యోగం ఇప్పించకుండా డబ్బులు తిరిగి ఇవ్వకుండా మోసం చేసిన బెంగళూరు జాబ్ కన్సల్టెన్సీ కి చెందిన బుక్కి సేవల నాయక్ పై చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయండని నంద్యాల టౌన్ జ్ఞానాపురం కు చెందిన లావణ్య జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 3).నేను 2024లో కొండారెడ్డి అను వ్యక్తి దగ్గర నుండి 25 లక్షలకు వరుకోత మిషన్ కొన్నాను దానికి సంబంధించిన స్పేర్ సామాన్లు ఇంతవరకు ఇవ్వలేదు. ఎక్కువగా రిపేర్లు వస్తుందని చెప్పినా స్పందించడం లేదని నాకు న్యాయం చేయండని నెహ్రూ నగర్ కు చెందిన వంశీ కుమార్ రెడ్డి జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. వచ్చిన ఫిర్యాదులపై ఎస్పీ పరిశీలించి సురతగతిన పరిష్కరిస్తామని బాధితులకు హామీ ఇచ్చారు.

## కల్లూరులో ఘనంగా 'మన ఊరు -మన జెండా'

**పార్టీ జెండాను ఆవిష్కరించిన మండల అధ్యక్షుడు**

**పాల్గొన్న ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు**



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

కర్నూలు జిల్లా పాణ్యం నియోజకవర్గ పరిధిలోని కల్లూరు అర్బన్-1 మండల కేంద్రంలో 'మన ఊరు - మన జెండా' కార్యక్రమం సోమవారం అత్యంత ఉత్సాహంగా, ఘనంగా జరిగింది. కల్లూరు అర్బన్-1 మండల అధ్యక్షుడి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ.. గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రతి కార్యకర్త జెండాను గర్వంగా ఆవిష్కరించి, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు చెన్నయ్య, రమణ, మోహన్ రావు, భాస్కర్, మద్దిలేటి, భార్గవ్, దిలీప్, రవితేజ, మహేష్‌తో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. నాయకుల నినాదాలతో కల్లూరు ప్రాంతం మార్మోగింది.

# ఆలయ అభివృద్ధికి 90 వేల రూపాయలు విలువైన గ్రానైట్ బండలు విరాళం



**వీర బ్రహ్మయ్య స్వామి ఆలయానికి విరాళం**

**అందించిన ఉమాపతి నాయుడు.**

**ఆదోని (పల్లె వెలుగు):**

టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు 90 వేల రూపాయలు విలువైన గ్రానైట్ బండలు వేయించడం జరిగినది.వీర బ్రహ్మయ్య స్వామి ఆలయ అభివృద్ధికి అండగా నిలిచారు విరపపురం గ్రామంలో ఊరు పెద్దలు, తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు కలిసి వీర



బ్రహ్మయ్య స్వామి ఆలయానికి సహాయం చేయమని కోరగా, టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు అన్నగారు వెంటనే స్పందించి 90 వేల రూపాయలు విలువైన గ్రానైట్ బండలను అందించారు.ఈరోజు విరుపాపురం గ్రామంలో వీర బ్రహ్మంగారి ఆలయం వద్ద నిర్వహించిన ప్రతిష్టాపన కార్యక్రమానికి గ్రామ పెద్దలు, తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తల ఆహ్వానం మేరకు టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు హాజరై, వీర బ్రహ్మంగారి గుడిని దర్శించుకున్నారు. దర్శించుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు





రంగస్వామి నాయుడు, కృష్ణారెడ్డి, రంగన్న, వీరేష్, కృష్ణ, సోమనాథ.

# ఓర్వకల్లులో 'మన ఊరు -మన జెండా' సందడి

**ఘనంగా పార్టీ జెండా ఆవిష్కరణ**

**పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిఎస్ నాగరాజు యాదవ్**

**పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయాలి: నాయకుల పిలుపు**



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

కర్నూలు జిల్లా పాణ్యం నియోజకవర్గ పరిధిలోని ఓర్వకల్లు మండల కేంద్రంలో 'మన ఊరు – మన జెండా' కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. మండల అధ్యక్షుడు ఎం. రఘు రాముడు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకకు పార్టీ శ్రేణులు, నాయకులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిఎస్ నాగరాజు యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు రామ్ మోహన్ రెడ్డి, బసవరాజు, మరియు రామకృష్ణ హాజరయ్యారు. నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించి, కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్టీ ప్రతిష్టను పెంచడంలో కార్యకర్తల పాత్ర కీలకమని, ప్రతి గ్రామంలో జెండా పండుగను నిర్వహించడం ద్వారా ప్రజల్లోకి పార్టీ సిద్ధాంతాలను బలంగా తీసుకెళ్లాలని సూచించారు. పాణ్యం నియోజకవర్గ అభివృద్ధికి కార్యకర్తలందరూ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు లాజరు, శ్రీనాథ్, మద్దిలేటి, రంజిత్‌తో పాటు పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ అనంతరం కార్యకర్తలు చేసిన నినాదాలతో ఓర్వకల్లులో సందడి నెలకొంది.

# ప్రజలకు తక్కువ ధరకే నాణ్యమైన కూరగాయలు అందించడం అభినందనీయం: మంత్రి ఎన్ఎండి ఫరూక్

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**





నంద్యాల పట్టణంలో సునీల్ హెల్పింగ్ గ్రూప్ సొసైటీ (ఎస్.హెచ్.జి.ఎస్) ప్రెసిడెంట్ సునీల్ కుమార్ మరియు 36 వార్డ్ టీడీపీ ఇంచార్జ్ మరుతి ప్రసాద్ ఆధ్వర్యంలో నంద్యాల రైతు బజార్ నందు ఏర్పాటు చేసిన కూరగాయలు మరియు నిత్యవసర వస్తువుల స్టాల్స్ ప్రారంభోత్సవం సందర్భంగా, సొసైటీ సభ్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని వారి నంద్యాల క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ రైతుల నుంచి నేరుగా తాజా కూరగాయలను కొనుగోలు చేసి, పట్టణ ప్రజలకు తక్కువ ధరలకే నాణ్యమైన, కల్తీ లేని వస్తువులను అందించాలనే సొసైటీ నిర్ణయం మరియు ప్రతి కొనుగోలు వస్తువులపై బహుమతులు అందించడం ఎంతో సాహసోపేతమైనది మరియు ప్రశంసనీయమైనదని తెలిపారు . వ్యాపార దృక్పథంతో కాకుండా సేవా భావంతో సామాన్యులకు అందుబాటులో ఉండేలా ఈ స్టాల్స్‌ను నిర్వహించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ప్రతిరోజూ నాణ్యమైన కూరగాయలను అందించేందుకు కృషి చేస్తున్న సునీల్ హెల్పింగ్ గ్రూప్ సొసైటీ ప్రయత్నానికి పట్టణ ప్రజలందరూ తమ మద్దతు తెలపాలని మంత్రి ఫరూక్ కోరారు. ఈ కార్యక్రమంలో సునీల్ హెల్పింగ్ గ్రూప్ సొసైటీ ప్రెసిడెంట్ సునీల్ కుమార్, 36వ వార్డు టిడిపి ఇంచార్జ్ మారుతి ప్రసాద్,మార్క్ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ తులసి రెడ్డి, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, మాజీ కౌన్సిలర్ నాగార్జున, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు సుమలత , స్వామి నాయక్, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సమైక్య జనరల్ సెక్రటరీ సుధీర్, చంటి, సొసైటీ కార్యవర్గం వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, ట్రెజరర్ శివచంద్రుడు, చంద్ర బోస్ , సతీష్, రఘునాథ్ రెడ్డి , వెంకట రమణయ్య, సాయిరాం, మరియు సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

# కాల్వశ్రీరాంపూర్‌లో పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

**కాల్వశ్రీరాంపూర్, ఏప్రిల్ 6 : పల్లె వెలుగు**



పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించిన పోలీసులు బాదితుడికి సోమవారం అప్పగించారు. కాల్వశ్రీరాంపూర్ మండలంలోని వెన్నంపల్లి కి చెందిన తొట్ల రమేశ్ తన సెల్ ఫోన్ పోగొట్టుకున్నట్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వెంటనే స్పందించిన పోలీసులు ప్రత్యేక పోర్టల్ ద్వారా వివరాలు నమోదు చేసి, ఫోన్ గుర్తించి బాధితుడికి అప్పగించారు.ఈ సందర్భంగా ఏఎస్ఐ నీలిమా మాట్లాడుతూ ఎవరైనా సెల్ ఫోన్ పోగొట్టుకున్నా.. దొంగతనానికి గురైనా ఆ ఫోన్ వివరాలను సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలన్నారు. ఈ పోర్టల్ ద్వారా తిరిగి మొబైల్ పొందే అవకాశం ఉందన్నారు.

# గ్రీవెన్స్ పరిష్కారంలో నిర్లక్ష్యం: అధికారులపై కలెక్టర్ అసంతృప్తి

**412 మందిలో 106 మందికి 'సున్నా' మార్కులు పనితీరుపై తీవ్ర అసంతృప్తి.**

**సీఎం, డిప్యూటీ సీఎం ఎండార్స్ పిటిషన్ల నిర్లక్ష్యం సహించం.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



జిల్లాలో ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న అధికారులపై జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అధికారుల పనితీరును సమగ్రంగా విశ్లేషించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మొత్తం 412 మంది అధికారుల పనితీరును ఓపిటిఎస్ ద్వారా అంచనా వేయగా, 106 మంది అధికారులకు గ్రీవెన్స్ పరిష్కారంలో 'సున్నా' మార్కులు రావడం ఆందోళనకరమని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. సున్నా ర్యాంకింగ్ పొందిన అధికారుల్లో రెవెన్యూ శాఖ (తహసీల్దార్లు, సర్వే అధికారులు), పంచాయతీరాజ్ శాఖ (ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, పంచాయతీ డెవలప్మెంట్ అధికారులు), వ్యవసాయ శాఖ (అసిస్టెంట్ డైరెక్టర్లు), పోలీస్ శాఖ (ఎస్‌హెచ్‌ఓలు), మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (మున్సిపల్ కమిషనర్లు, శానిటరీ సూపర్వైజర్లు), హౌసింగ్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, మైనారిటీ సంక్షేమ శాఖ, అటవీ శాఖ, మార్కెటింగ్/మార్క్‌ఫెడ్, విద్యాశాఖ (ఎంఈఓలు), రూరల్ డెవలప్మెంట్, డిఆర్డిఏ, సర్వే & ల్యాండ్ రికార్డ్స్ శాఖలకు చెందిన అధికారులు ఉన్నారని తెలిపారు. ప్రత్యేకంగా ఆళ్ళగడ్డ, కొత్తపల్లి, కోయిలకుంట్ల, పాణ్యం, నందికొట్కూరు మండలాలు మరియు పట్టణ ప్రాంతాల్లో కొందరు అధికారుల పనితీరు సంతృప్తికరంగా లేదని సూచించారు. అయితే, కొందరు అధికారులు ప్రజలతో నేరుగా మమేకమై ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించడం ద్వారా మంచి పనితీరు కనబరిచారని అభినందించారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఎండార్స్ చేసిన పిటిషన్లను నిర్లక్ష్యంగా వ్యవహరించడం తీవ్రమైన విషయమని కలెక్టర్ స్పష్టం చేశారు. మొత్తం 35 ముఖ్యమైన అర్జీలు పెండింగ్‌లో ఉంచడం లేదా తప్పుడు కారణాలతో మూసివేయడం గమనించినట్లు పేర్కొన్నారు. ఈ పిటిషన్లను తిరిగి ఓపెన్ చేసి, వాటిపై జిల్లా స్థాయిలో ప్రత్యక్ష విచారణ కొనసాగుతోందన్నారు. ఈ 35 పిటిషన్లలో ప్రధానంగా రెవెన్యూ (సిసిఎల్ఏ), దేవాదాయ శాఖ (ఎండోమెంట్స్), అటవీ శాఖ (పిసిసిఎఫ్ పరిధి), విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ, ఫ్యామిలీ వెల్ఫేర్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, రూరల్ డెవలప్మెంట్, పోలీస్ శాఖ, సర్వే శాఖ, రిజిస్ట్రేషన్ శాఖ, వాటర్ రిసోర్సెస్ (ఈఎన్సీ), మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ తదితర శాఖలకు సంబంధించినవిగా ఉన్నాయని తెలిపారు. సంబంధిత ఆర్డీవోలు, ఎండోమెంట్స్ అధికారులు, అటవీ శాఖ అధికారులు పూర్తి వివరాలతో వ్యక్తిగతంగా హాజరుకావాలని ఆదేశించారు. వికలాంగ బాలుడికి హౌస్ సైట్ మంజూరులో జరిగిన ఆలస్యంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ఇలాంటి సున్నితమైన కేసుల్లో ప్రత్యేక శ్రద్ధ అవసరమని సూచించారు. దేవాదాయ శాఖలో పిటిషన్ల పరిష్కారం మందగమనంగా ఉందని పేర్కొని, పనితీరు మెరుగుపరచాలని ఆదేశించారు. వచ్చే వారం ముఖ్యమంత్రి కార్యాలయం ద్వారా పిటిషన్లపై సమీక్ష జరగనున్న నేపథ్యంలో, పెండింగ్‌లో ఉన్న అన్ని అర్జీలను తక్షణమే పరిష్కరించి 'జీరో పెండెన్సీ' సాధించాలని స్పష్టమైన గడువు విధించారు. మండల, డివిజనల్ స్థాయిలో తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుదనం ప్రదర్శించాలని సూచించారు. సున్నా పనితీరు కనబరిచిన అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని, పనితీరు మెరుగుపరచని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆదేశించారు. పనితీరు ఆధారంగా అధికారులకు ర్యాంకులు కేటాయిస్తున్నామని, విధుల పట్ల బాధ్యతను పెంపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు. వచ్చే వారం అత్యధిక పెండింగ్ మరియు సున్నా పనితీరు కలిగిన 15 మంది అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించండి





**ప్రముఖ విభాగాల్లో వైద్య సిబ్బందిని పెంచండి. ఆసుపత్రిలో పారిశుద్యానికి అత్యంత ప్రాధాన్యత. వేసవి తాపాన్ని ఎదుర్కొనేలా వసతులు ఏర్పాటు చేయాలి.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పటిష్ట ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి వైద్యాధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని ఛాంబర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక వసతుల కల్పన మెరుగల వైద్య సేవలు అందించేందుకు పరికరాలు సంబంధిత అంశాలపై వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో డిఎంహెచ్ఓ డా.వెంకటరమణ, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.జిలానీ, డిసిహెచ్ఎస్ డా.ఓ.లలితా, ఏపీఎంఎస్ఐడిసి ఇంజనీర్లు నరసింహారెడ్డి జయరాంరెడ్డి, ఎడి మస్తాన్, డ్రగ్ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందజేయాలని వైద్యాధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రిలో ఉన్న మొత్తం 84 ఎయిర్ కండీషనర్లలో 29 పనిచేయకపోవడం గమనించిన కలెక్టర్, వాటిలో మరమ్మతులకు అనువైనవి ఎన్ని, కొత్తగా అవసరమయ్యేవి ఎన్ని అన్నదానిపై తక్షణ అంచనా వేయాలని ఏపీఎంఎస్ఐడిసి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఐసీయూ, ఆపరేషన్ థియేటర్లు, పాథాలజీ మరియు మైక్రోబయాలజీ ల్యాబ్‌లలో ఏసీలు సమర్థంగా పనిచేయడం అత్యవసరమని పేర్కొంటూ, ఈ విభాగాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఏసీలు తరచూ పాడవ్వడానికి ప్రధాన కారణంగా తలుపుల లోపాలు ఉన్నాయని గుర్తించి, డోర్ క్లోజర్లు ఏర్పాటు చేయాలని, అల్యూమినియం డోర్ల వినియోగాన్ని ప్రోత్సహించాలన్నారు. అలాగే, ఏసీల వినియోగంపై అవగాహన కల్పించేందుకు 24 డిగ్రీల వద్ద ఉంచాలనే సూచనలతో స్టిక్కర్లు ప్రతిచోటా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తక్కువ ఉష్ణోగ్రతల వద్ద వినియోగం యంత్రాలపై భారం పెంచుతుందని హెచ్చరించారు. అవసరాన్ని బట్టి షిఫ్టుల వారీగా ఏసీల వినియోగాన్ని అమలు చేయాలని సూచించారు. ఆసుపత్రిలో ఎయిర్ కంప్రెషర్లు మరియు వ్యాక్యూమ్ సిస్టమ్స్ సరిగా పనిచేసేలా చూడాలన్నారు. ముఖ్యంగా ఐసీయూ రోగులకు ఇది ఇబ్బందికరమని చెప్పి, ఈ సమస్యలను వెంటనే పరిష్కరించి వచ్చే సోమవారంలోపు నివేదిక సమర్పించాలని ఆదేశించారు. డయాలసిస్ యూనిట్ (నెఫ్రోప్లస్) భాగంగా, 14 బెడ్లతో రోజుకు 40-45 డయాలసిస్ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. అయితే ఒప్పంద నిబంధనల ప్రకారం అవసరమైన నలుగురు శిక్షణ పొందిన వైద్యుల స్థానంలో కేవలం ఇద్దరు మాత్రమే ఉండటం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. తనిఖీ సమయంలో డాక్టర్ అందుబాటులో లేకపోవడం, ఆయుర్వేద వైద్యులను నియమించడం వంటి అంశాలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వెంటనే అర్హత కలిగిన నిపుణులను నియమించాలని కలెక్టర్ ఆదేశించారు. డయాలసిస్ సేవలు ఉ.6.గం.ల నుంచి రా.12 గం.ల వరకు కొనసాగుతున్న నేపథ్యంలో, అత్యవసర పరిస్థితుల్లో రాత్రి కూడా కనీసం ఒక బెడ్ అందుబాటులో ఉంచాలని సూచించారు. థైరాయిడ్ పరీక్షలకు అవసరమైన సదుపాయాలు, రిఫ్రిజిరేటెడ్ సెంట్రిఫ్యూజ్ వంటి పరికరాల లభ్యతపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సాంకేతిక పర్యవేక్షణకు అర్హత కలిగిన



సిబ్బంది నియామకంపై దృష్టి సారించాలని సూచించారు. సెక్యూరిటీ సిబ్బంది కొరతపై కూడా కలెక్టర్ స్పందిస్తూ నిబంధనల ప్రకారం 67 మంది ఉండాల్సిన చోట ప్రస్తుతం 49 మంది మాత్రమే ఉండటంతో మిగిలిన పోస్టులను వెంటనే భర్తీ చేయాలని సూచించారు. సిబ్బంది వయస్సు, ఆరోగ్యం, హాజరు వంటి అంశాలను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. ఆసుపత్రి భద్రత, మౌలిక వసతుల పరంగా ఫైర్ ఆడిట్, బ్లడ్ బ్యాంక్ ఆడిట్, ఎలక్ట్రిసిటీ మరియు మెడికల్ ఆక్సిజన్ ఆడిట్లను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ అంశాలపై స్పందించని విభాగాలకు వెంటనే లేఖలు పంపి, తదుపరి సమీక్షకు హాజరు కావాలని సూచించారు. భద్రత, సీసీ కెమెరాల ఏర్పాటు, పాత నీటి ట్యాంక్ ప్రమాద స్థితి వంటి అంశాలపై కూడా చర్చించి, తాత్కాలికంగా నీటి సరఫరా ఏర్పాట్లు చేయాలని, శాశ్వత పరిష్కారం కోసం కొత్త ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. రేడియాలజీ విభాగంలో ఎక్స్‌రే యూనిట్ పునరుద్ధరణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఆసుపత్రి సేవల్లో నిర్లక్ష్యం కనబరిస్తే సంబంధిత విభాగాధిపతులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో సేవల నాణ్యతపై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తానని తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో చిన్నారులకి గాయాలు







**మహానంది, పల్లె వెలుగు**

రోడ్డు ప్రమాదంలో ఐదు మంది చిన్నారులకు గాయాలైన ఘటన చోటుచేసుకుంది. సోమవారం స్థానికుల వివరాల మేరకు.. మహానంది సమీపంలోని అయ్యన్న అరుగు తెలుగు గంగ ప్రధాన కాల్వ వద్ద మహానంది నుండి తిమ్మాపురం గ్రామానికి చెందిన చిన్నారులు ద్విచక్ర వాహనంపై వెళ్తూ ప్రమాదవశాత్తు సూచిక బొడ్డును ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో తిమ్మాపురానికి చెందిన గౌతమ్ హర్ష, చరణ్ సందీప్,ప్రభాస్ అనే చిన్నారులు స్వల్ప గాయాలయ్యాయి. గౌతమ్ అనే చిన్నారికి తీవ్ర గాయాలు కావడంతో 108 వాహనంలో నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై మహానంది పోలీసులు విచారణ చేపట్టారు.

## కృత్రిమ కొరత సృష్టిస్తున్న గ్యాస్ ఏజెన్సీలు

**కొరత పేరుతో వినియోగదారుల నుంచి క్యాష్ చేసుకుంటున్న ఏజెన్సీలు**

**ఇంటికి డెలివరీ చేయకున్నా చేసినట్లు కస్టమర్ ఫోన్లకు మెసేజ్ లు**

**సి బెళగల్ పల్లెవెలుగు ఏప్రిల్ 6**



తీరా ఏజెన్సీకి వెళ్లి అడిగితే గ్యాస్ తీసుకున్నారంటూ చెబుతున్న ఏజెన్సీలు ఏజెన్సీలు మధ్యవర్తుల ద్వారా విక్రయిస్తున్నారని ఆరోపణలు అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై పలు అనుమానాలు. గ్యాస్ కొరతి లేదుఅంటు ప్రభుత్వ ఒకపక్క ప్రకటనలు చేస్తున్న సి బెళగల్ మండలం ముడుమాల గ్రామములోని ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ లో మాత్రం బ్లాక్ దందా యతేచగా నడుస్తుంది కృత్రిమ కొరత సృష్టిస్తూ ఏజెన్సీ సిబ్బంది సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి సి. బెళగల్ మండల పరిధిలోని పోలకల్, బెళగల్ గ్రామాలలోని ఇండియన్ గ్యాస్ లబ్ధిదారులు వారి యొక్క ఆవేదనను ఈ విధంగా తెలియజేస్తున్నారు. నా పేరు మల్లె పోగు మరియమ్మ శివ సాయి బాలాజీ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ ( 272911).ముడుమాల వారి కనెక్షన్ గత కొన్నిసంవత్సరాలుగావినియోగించుకుంటున్నాను నేను గత నెలలో గ్యాస్ బుకింగ్ చేసుకున్నాను.నాకు అదే రోజు డెలివరీ అతంటికేషన్ కోడ్ కన్ఫర్మేషన్ మెసేజ్ లు వచ్చాయి.కానీ మేము సిలిండర్ తీసుకోకపోయినా గ్యాస్ సిబ్బంది మాకు ఫోన్ చేసి మేము గ్యాస్ వాళ్ళము ఓటిపి చెప్పండి అని మాతో చెప్పించుకుని మా యొక్క సిలిండర్ను మాకు అందజేయక వారు బ్లాక్ లో అమ్ముకున్నారు.అలాగే బెలగల్ గ్రామంలో రేపల్లె రహేలమ్మ గత నెలలోనే గ్యాస్ బుక్ చేసుకుని స్థానిక ఇండియన్ గ్యాస్ ఏజెంట్ దగ్గరకు పోయి మాకు గ్యాస్ కావాలి అని అడిగారు. ఏజెంట్ వారు ప్రస్తుతం గ్యాస్ లేవు మీ యొక్క బుకింగ్ నెంబర్ డీఎస్సీ కోడ్ ఇవ్వండి అని రాసుకొని మరుసటి రోజు రమ్మన్నాడు.మరుసటి రోజు రాహేలమ్మ కుటుంబ సభ్యులు గ్యాస్ ఏజెంట్ ను సంప్రదించగా సరైన సమాధానం ఇవ్వడం లేదు. మేము దీనిపై ముడుమాలలోని ఆఫీసు నందు సంప్రదించగా మీ యొక్క సిలిండర్ ఇదివరకే డెలివరీ కాబడిందని వారు తెలిపారు.ఇలాగా గ్రామంలో ఇండియన్ గ్యాస్ దందా కొన్నసాగుతూ ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తూ సర్వర్ మొరాయింపులు అని చెబుతూ గ్యాస్ సిబ్బంది చేతులు దులుపుతూ దందా కొనసాగిస్తున్నారు.ఉన్నతాధికారులు ఈ యొక్క ఏజెన్సీ పై చట్టపరమైన చర్యలు తీసుకోగలరని స్థానిక ప్రజలు వారి ఆవేదన వ్యక్తపరుస్తున్నారు.

# రేషన్ షాపులను ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్డీవో



**సి బెలగల్ పల్లె వెలుగు ఏప్రిల్ 6**

సి బెలగల్ మండలంలోని రేషన్ షాపులను సోమవారం అక్కస్మికతనికి చేసిన ఆర్డిఓ కిడారి సందీప్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ బియ్యం పంపిణీ విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకూడదని హెచ్చరించారు అనంతరం కమ్మదహాళ్ గ్రామంలో పట్టాదార్ పాస్ పుస్తక పంపిణీ ఈకేవైసి ప్రక్రియను పరిశీలించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వెంకటలక్ష్మి.ఆర్ఐ తరుణ్.రేషన్ షాప్ డీలర్లు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి నివారణకు జలధారజలహారతి కీలకం

**రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్**

**నంద్యాల,ఏప్రిల్ 06 పల్లె వెలుగు:**





రాష్ట్రంలో నీటి భద్రతను బలోపేతం చేయడంతో పాటు భూగర్భ జలాల మట్టాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "జలధారజలహారతి" కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ పేర్కొన్నారు. సోమవారం పాణ్యం మండలం సుగాలిమెట్ట గ్రామంలో నిర్వహించిన "జలధార నీటి భద్రత సాగు నీటి సంఘాల బాధ్యత" కార్యక్రమంలో మంత్రి, జిల్లా కలెక్టర్ కలిసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో అనంతపురం జిల్లాలో ప్రారంభమైన ఈ కార్యక్రమం 100 రోజుల కార్యాచరణ ప్రణాళికగా కొనసాగుతుందని తెలిపారు. చెరువులు నింపడం, ఫీడర్ ఛానల్స్ మరియు వాగుల డీసిల్టింగ్ ద్వారా నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పాణ్యం మండలంలో నీటి ఎద్దడి సమస్య ఉన్నప్పటికీ, సిమెంట్ నగర్ ప్రాంతం పైభాగంలో కురిసే వర్షపు నీరు కిందకు చేరి చెరువులను నింపుతుందని వివరించారు. ఈ నీటి వనరులపై తాగునీటి అవసరాలు మాత్రమే కాకుండా పశువులు, పక్షులు కూడా ఆధారపడుతున్నాయని తెలిపారు. గతంలో వర్షాధారంగా మాత్రమే చెరువులు నిండేవని, ప్రస్తుతం నీటి నిర్వహణ చర్యల వల్ల ఆ ప్రాంతాలు సస్యశ్యామలంగా మారి మూడు పంటలు పండుతున్నాయని, గ్రామాల అభివృద్ధి గణనీయంగా పెరిగిందని మంత్రి తెలిపారు.జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, జిల్లాలో సాధారణ వర్షపాతం నమోదైనప్పటికీ భూగర్భ జలాల మట్టం ఆశించిన స్థాయిలో లేదని పేర్కొన్నారు. ముఖ్యంగా పాపిలి మండలంలో 20 మీటర్లకు పైగా లోతులో నీరు ఉండగా, 8 నుంచి 20 మీటర్ల మధ్య నీటి మట్టం ఉన్న మండలాలు తొమ్మిది ఉన్నాయని తెలిపారు. మొత్తం 165 గ్రామాలు నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నాయని వెల్లడించారు. గత 10 సంవత్సరాల హైడ్రోగ్రాఫిక్ విశ్లేషణ ఆధారంగా నీటి కొరత ఉన్న గ్రామాలకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించామని తెలిపారు. పీజోమీటర్ల ద్వారా భూగర్భ జలాల స్థాయిని నిరంతరం పరిశీలిస్తూ శాస్త్రీయ విధానంలో చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి సామూహిక బాధ్యత అని స్పష్టం చేస్తూ, ప్రజలు, రైతులు, వాటర్ యూజర్ అసోసియేషన్లు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి భూగర్భ జలాల మట్టాన్ని గణనీయంగా పెంచాలని సూచించారు.ముఖ్యమంత్రి ప్రతిపాదించిన "3 మీటర్లు 8 మీటర్ల కాన్సెప్ట్" ప్రకారం, వర్షాకాలం అనంతరం భూగర్భ జలాల మట్టం 3 మీటర్లకు పైగా ఉండేలా, ఎండాకాలంలో 8 మీటర్ల కంటే దిగువకు పడిపోకుండా చర్యలు చేపడతామని తెలిపారు. ప్రతి గ్రామం, మండలం, నియోజకవర్గ స్థాయిలో నీటి ఎద్దడి సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ స్పష్టం చేశారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం







**నంద్యాల మార్కెట్ యార్డ్ జనరల్ బాడీ సమావేశంలో మంత్రి ఎన్ఎండి ఫరూక్.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల మార్కెట్ యార్డ్ అభివృద్ధి మరియు రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు . సోమవారం నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన చర్చలో మంత్రి ఫరూక్ మాట్లాడుతూ మార్కెట్ యార్డుకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన మార్కెట్ యార్డులను మళ్లీ పూర్వవైభవానికి తీసుకువస్తామని, పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలో యార్డ్ కమిటీలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. యార్డులో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా జరగాలని, దళారీల ప్రమేయం లేకుండా చూడాలని మంత్రి ఫరూక్ స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న సివిల్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కమిటీ సభ్యులకు దిశానిర్దేశం చేశారు. నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు మాట్లాడుతూ మంత్రి ఫరూక్ సహకారంతో నంద్యాల యార్డును రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని, రైతుల సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ సమావేశంలో మార్కెట్ యార్డ్ పాలకమండలి సభ్యులు, మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులు మరియు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎద్దుల బండ లాగుడు పోటీలను ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు తాటికొండ బుగ్గరాముడు







**పల్లె వెలుగు బండి ఆత్మకూర్.**

బండిఆత్మకూరు మండలం కడమల కాల్వ గ్రామం నందు ఈస్టర్ పండుగ సందర్భంగా నిర్వహించిన ఎద్దులు బండ లాగుడు పోటీలను ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు,నంద్యాల 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ టీడీపీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు.ఈ కార్యక్రమంలో బుగ్గరాముడు మాట్లాడుతూ ఎద్దుల జట్టు యజమానులకు అభినందనలు తెలియచేస్తూ రిబ్బన్ కట్ చేసి ఈ పోటీలను ప్రారంభించడం జరిగింది అని ఆయన అన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి ఆయనను సగౌరవంగా ఆహ్వానించినదుకు కడమల కాల్వ గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టానికులు భూపాల్, ఎద్దుల సుబ్బరాయుడు,పబ్బతి రాజేష్,పబ్బతి మోహన్,కొప్పుల భాస్కర్,పబ్బతి రంగస్వామి,వెంకటయ్య తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ముగిసిన రాష్ట్రస్థాయి వృషభరాజముల బండలాగుడు పోటీలు










**రుద్రవరం. పల్లె వెలుగు :**

మండలంలోని చిన్నకంబలూరు గ్రామంలో గత రెండు రోజుల నుంచి నిర్వహిస్తున్న వృషభరాజములకు రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు ముగిశాయి. గ్రామంలో ఈస్టర్ పండుగ సందర్భంగా నిర్వహించిన ఈ బండలాగుడు పోటీలలో న్యూ క్యాటగిరి విభాగం విజేతలు. ఎం అక్షర రెడ్డి రాయవరం లింగాల మండలం నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెత చంద్ర ఓబుల్ రెడ్డి గొల్లపల్లి దువ్వూరు మండలం కడప జిల్లా అక్షర రెడ్డి రాయవరం లింగాల మండలం నాగర్ కర్నూల్ జిల్లా గుండం చెన్నా రెడ్డి చిన్న కానాల సంజామల మండలం నంద్యాల జిల్లా డి.లింగమయ్య ఇసుక పల్లె సిరివెళ్ల మండలం నంద్యాల జిల్లా విజేతలుగా నిలవడంతో నిర్వాహకులు నగదు బహుమతులు అందజేశారు. తనదైన శైలిలో బండలాగుడు పోటీలు వ్యాఖ్యానంతో వ్యాఖ్యాతగా చంద్రమోహన్ రెడ్డి అలరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గ్రామ పెద్దలు బహుమతులు అందజేశారు.

# ఎమ్మెల్యే జయనాగేశ్వరెడ్డి కి పుట్టినరోజు సందర్భంగా అర్చనలు అభిషేకాలు పూజలు విజయలక్ష్మి

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 6**



ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనగేశ్వరెడ్డి పుట్టినరోజు సందర్భంగా పట్టణం లో గ్రామాలలో వాడవాడలా ఘనంగా ఎమ్మెల్యే పుట్టినరోజు జరిపి శుభాకాంక్షలు తెలియజేశారు. బీవీ కుటుంబం అంటే తెలియని వ్యక్తులు లేరు పరిచయం అక్కర్లేని కుటుంబం బీవీ కుటుంబం అని విజయలక్ష్మి తెలిపారు. ఎవరైనా రాజకీయపరంగా ఆస్తులు అంతస్తులు సంపాదించుకుంటే బీవి కుటుంబం ఎమ్మిగనూరు ప్రజల ప్రేమాభిమానాలను సంపాదించుకుంది అని ఆమె తెలిపారు. తన తండ్రి ఆశయం కోసం తన వైద్య వృత్తిని వదిలి రాజకీయ అరంగ్రేటం చేసి ఎమ్మిగనూరు ప్రజల కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన గొప్ప మహోన్నత వ్యక్తి డాక్టర్ బీవి జయనాగేశ్వర్ రెడ్డి అని ఆమె కొనియాడారు. తన రాజకీయ చరిత్రలో ఎలాంటి మచ్చ లేకుండా ఎప్పుడు ప్రజల కోసం పరితపించి అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేసే వ్యక్తి మా ఎమ్మెల్యే అని ఆమె తెలిపారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలు బివి కుటుంబాన్ని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటున్నారని ఎమ్మిగనూరు ప్రజలకు బివి కుటుంబానికి విడదీయరాని అనుబంధం ఉన్నదని ఆమె తెలిపారు. ఈరోజు ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు అర్చనలు అభిషేకాలు నిర్వహించి మా ఎమ్మెల్యే గారికి ఆయుష్ ఆరోగ్యాలను ప్రసాదించాలని ఆ దేవదేవుని మనస్ఫూర్తిగా కోరుతున్నామని ఆమె తెలిపారు. అనంతరం టౌన్ కమిటీ ఆధ్వర్యంలో కుర్ని కళ్యాణమండపంలో నిర్వహించిన పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ విజయలక్ష్మి యువత తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జెండాను వంద అడుగుల దూరంలో పెట్టుకోండి






తెలుగుదేశం పార్టీ మండల టిడిపి నాయకులు

నందవరం పల్లె వెలుగు ఏప్రిల్ 6

కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నందవరం మండల పరిధిలోని స్థానిక టిడిపి కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడిపి కన్వీనర్ ఖాసింవలి మాట్లాడుతూ ఇయ్యాల ఎవరో వచ్చి జెండా ఎగరేసారు తెలుగుదేశం పార్టీ నందవరం అడ్డుకుంటుందని ఇక్కడ ఉన్నటువంటి నాయకులు బిజెపి జండా నిర్మాణం కుట్రపూరితంగా అడ్డుకున్న టిడిపి పార్టీ నాయకులు కూటమి ధర్మాలు తప్పిన నందవరం టిడిపి నాయకులు కాసింవల్లి సొసైటీ బ్యాంక్ చైర్మన్ గోపాల్ టిడిపి వాళ్ళు కుట్రపూరితంగానే బిజెపి పార్టీ అవమానపరిచారు బిజెపి జండా కట్ట నిర్మాణం చేస్తున్న బిజెపి నాయకులను పోలీస్ స్టేషన్లో ఎస్సై ఎదురుగా భయభ్రాంతులకు గురిచేశారని టిడిపి నాయకులు ఇది నిన్నటి రోజున మన గ్రామం నందు వీళ్ళు బిజెపి నాయకులు గురు రాజారావు మరియు మాజీ కౌన్సిలర్ దయాసాగర్ కోటికల్ ఉరుకుంద కొంతమంది బిజెపి నాయకులు మమ్మల్ని టిడిపి నాయకులు నోటికి వచ్చినట్టు తిట్టినారని తెలియజేశారు మేము మిమ్మల్ని ఏమైనా తిట్టు ఉంటే మాకు ఆధారాలు చూపియండి ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వరరెడ్డి తెలుగుదేశం పార్టీ జెండాను నందవరం బస్టాండ్ ఆవరణ నందు ఏర్పాటు చేసుకున్నాం కొన్ని సంవత్సరాలుగా జండా కట్ట పాడైపోవడంతో కొత్తగా సొసైటీ దగ్గర ఏర్పాటు చేసుకోవడం జరిగింది కానీ బిజెపికి మేము వ్యతిరేకం కాదు మాది కూటమి ప్రభుత్వం మేము బిజెపి జెండాను కట్టుకోవద్దని చెప్పలేదు కానీ వంద అడుగుల దూరంలో పెట్టుకోమని చెప్పాము అంతేగాని మీరే ఏమో ఊహించుకొని కూటమని ప్రభుత్వాన్ని కించపరిచే విధంగా మాట్లాడుకూడదని తెలియజేశారు తెలుగుదేశం పార్టీ ప్రజల కోసం ప్రగతి కోసం జెండా అధిపత్యం కోసం కాదు మీకు ఏమైనా సమస్యలు ఉంటే మీ జిల్లా తోలుకొని నేరుగా ఎమ్మెల్యే దగ్గరికి పోయి సమస్యను పరిష్కరించుకోండి అంతేతప్ప మండలంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి పనులు చేస్తుంది. ఈ కార్యక్రమంలో రాయచోటి రామకృష్ణారెడ్డి. గ్రామ అధ్యక్షులు భీమన్న జగ్గాపురం టిడిపి అధ్యక్షులు గోపాల్ దావీదు పేట సామెల్ మాజీ డీలర్ లచ్చప్ప రెహమాన్ మరియు వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# రైతుల కోసం చావో రేవో ఎర్రజెండా సత్తా ఏంటో చూపిస్తాం

కొలిమిగుండ్ల విలేకరి (పల్లె వెలుగు న్యూస్) రిపోర్టర్ మహేష్ :-



సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డోన్ మాజీ సిపిఐ మున్సిపల్ కౌన్సిలర్ పి. సుంకయ్య యాజమాన్యానికి సవాల్. సోమవారం పత్రిక ప్రకటనలో పి. సుంకయ్య మాట్లాడుతూ గత ఆరు నెలల నుండి రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ కాలుష్యం వలన చుట్టుప్రక్కల పండ్ల తోటలు వాణిజ్య పంటలు ఆహారపు పంటలు పూర్తిగా దెబ్బతిని, రైతులు పెట్టుబడి పెట్టి నష్టపోయి ఫ్యాక్టరీ యాజమాన్యానికి మొరపెట్టుకున్న పట్టించుకోని పరిస్థితిలో ఫ్యాక్టరీ యాజమాన్యం ఉంది. సిపిఐ పార్టీని ఆశ్రయిస్తే రైతు సంఘం ఆధ్వర్యంలో అనేకమార్లు తాసిల్దార్ అగ్రికల్చర్ కార్యాలయం ముందు ఆందోళన చేసాం, వినతి పత్రాలు ఇచ్చాం, కలెక్టర్ని కలిసాం మంత్రిని కలిశాం . కానీ రైతులకు నష్ట పరిహారం ఇవ్వకుండా అధికార పార్టీ అండతో బెదిరించాలని పోలీసులతో సిపిఐ నాయకులను బెదిరించడం. నోటీసులు ఇవ్వడం, హెచ్చరించడం చర్చల పేరుతో కాలయాపన చేయడం కావు కావు మంటూ కార్పొరేట్ల కపట బుద్ధి చూపించారు తప్ప రైతులకు న్యాయం చేయాలి, నష్ట పరిహారం అందించాలి, ఇచ్చిన మాట ప్రకారం రైతుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలనే ఆలోచన చేయకపోవడం దురహంకారం కాదా,పదేపదే ఫ్యాక్టరీ యాజమాన్యానికి ఇది శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తుంది న్యాయమైన రైతుల సమస్యను పరిష్కరించండి అని ప్రభుత్వ పాలకులకు చెప్పిన మొండి వైఖరితో అధికార పార్టీని కూడా ఉసిగొల్పి ఉద్యమాన్ని నీరు కార్చడానికి అనేక కుయుక్తులు పన్నడం ఎలా న్యాయం అవుతుంది . ఇలాగే కొనసాగితే ప్రజాస్వామ్య శక్తులను రైతు మేలుకోరే సిపిఐ, ఏఐటియుసి ప్రజా సంఘాలను కలుపుకొని సమరశీల పోరాటాల ద్వారా రైతుల అండగా న్యాయం జరిగేంత వరకు ఎంతటికైనా తెగిస్తామని సుంకయ్య హెచ్చరించారు.

# రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఎస్పివై ఆగ్రో ఇండస్ట్రీలో ప్రథమ చికిత్స పై వర్క్ షాప్







నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 06 (పల్లె వెలుగు ):

నంద్యాల పట్టణ శివారులోని ఎస్పివై ఆగ్రో ఇండస్ట్రీస్ నందు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు ప్రథమ చికిత్స పై సిబ్బందికి ప్రొఫెషనల్ శిక్షణ ఇవ్వడం జరిగింది. తిరుపతి పద్మావతి యూనివర్సిటీ కి చెందిన డాక్టర్ చంద్రశేఖర్ రెండు రోజులపాటు ట్రైనింగ్ ఇవ్వగా చివరి రోజు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ నెరవాటి అరుణ కుమారి ఎగ్జామినర్ గా హాజరై వారు నేర్చుకున్న శిక్షణను పరీక్షించి రెడ్ క్రాస్ గురించి ప్రథమ చికిత్స గురించి వారికి పూర్తిస్థాయి అవగాహన కల్పించారు.

# కొలిమిగుండ్ల లో పోలీస్ యాక్ట్ సెక్షన్ 30 అమలు

కొలిమిగుండ్ల విలేకరి (పల్లె వెలుగు న్యూస్) రిపోర్టర్ మహేష్ :-



కొలిమిగుండ్ల ఇన్స్పెక్టర్ సిఐ మద్దినేని రమేష్ బాబు తెలిపారు. వివరాల్లోకి వెళితే అనుమతి లేకుండా గుంపులుగా చేరడం, ర్యాలీలు, సభలు, ప్రదర్శనలు,నిర్వహించడం నిషేధించబడినట్లు తెలిపారు. అవసరమైతే ముందస్తు పోలీసు అనుమతి తీసుకోవాలని సూచించారు. మైకులు, లౌడ్‌స్పీకర్ల వినియోగంపై కూడా పరిమితులు అమలులో,ఉన్నాయని,పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వదంతులు, అపోహలు పంచకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలనిహెచ్చరించారు. పోలీసుల ఆదేశాలను ఉల్లంఘించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని స్పష్టం చేశారు. ప్రజలందరూ సహకరించి కొలిమిగుండ్ల మండల పరిధిలో శాంతి భద్రతలు కాపాడేందుకు ముందుకు రావాలని పోలీసు అధికారులు విజ్ఞప్తి చేశారు. ర్యాలీలు, సభలు, ప్రదర్శనలు నిర్వహించడం మైకులు, లౌడ్‌స్పీకర్ల వినియోగంపై ముందస్తుగా ఆళ్ళగడ్డ డి.ఎస్.పి పర్మిషన్ తీసుకోవాలి అని కొలిమిగుండ్ల స్టేషన్ హౌస్ ఆఫీసర్ సీఐ రమేష్ బాబు తెలిపారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి న్యాయం చేస్తాం





కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 101 ఫిర్యాదులు.

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ...జిల్లా ఎస్పీ కర్నూలు కొత్తపేటలోని కర్నూలు టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 101 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...1) బిఎస్సీ నర్సింగ్ చేశాము. కర్నూలు గవర్నమెంట్ హాస్పిటల్ లో స్టాఫ్ నర్స్ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి ఉండవెల్లికి చెందిన సుధాకర్ రూ. 1 లక్ష 70 వేలు తీసుకోని మోసం చేశాడని కర్నూలు శరీన్ నగర్ కు చెందిన యశోద, నందిని లు ఫిర్యాదు చేశారు. 2) తీసుకున్న అప్పు కట్టినా కూడా ఇంకా అప్పు ఉందని ఎకరా పొలం స్వాధీనం చేసుకున్న భవాని గిడ్డయ్య పై చర్యలు తీసుకోవాలని గూడురు మండలం, గుడిపాడు కు చెందిన ఎర్రగిడ్డయ్య ఫిర్యాదు చేశారు.(3) లోన్ ఇప్పిస్తామని డబ్బులు తీసుకొని మోసం చేసిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని కర్నూలు, బండిమెట్టకు చెందిన షేక్ ఫాతిమా ఫిర్యాదు చేశారు. 4) నా కుమారుడి కి నంద్యాలకు చెందిన కరీముల్లా గవర్నమెంట్ ఉద్యోగం ఇప్పిస్తానని రూ. 5 లక్షలు తీసుకోని మోసం చేశాడని కల్లూరు మండలం, దొడ్డిపాడు గ్రామం కు చెందిన ఖాజా హుస్సేన్ ఫిర్యాదు చేశారు. 5) గుంటూరు కు చెందిన సత్తిబాబు సాఫ్ట్ వేర్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి రూ. 2 లక్షలు తీసుకోని మోసం చేశాడని కర్నూలు, చిదంబరరావు స్ట్రీట్ కు చెందిన భరత్ ఫిర్యాదు చేశారు. 6) మా స్థలాన్నిఆక్రమించి గొడవలు చేస్తున్న వ్యక్తుల పై చర్యలు తీసుకోవాలని ఆదోని, కార్వన్ పేటకు చెందిన లక్ష్మీ ఫిర్యాదు చేశారు. 7) సేవ్ ఎర్త్ మనీ పేరుతో హైదరాబాద్ కు చెందిన వ్యక్తులు పేపర్ లోప్రకటన ఇచ్చారు. హైదరాబాద్ కు చెందిన సనా ఉల్లా, చైతన్య, సయిదాబేగం, సత్యలు కలిసి కర్నూలు జిల్లాకు చెందిన 80 మంది (ఒక్కొక్కరి ) నుండి రూ. 12 వేల 500 తీసుకొని ల్యాప్ టాప్ లు ఇచ్చారు. క్యాంటీన్ లు ఏర్పాటు చేయించారు. రూ. 20 వేల జీతం ఇస్తామని చెప్పి మొదటగా నమ్మించారు. కిరాణం సరుకులు పంపుతామని చెప్పి అందరికి మొత్తం రూ. 18 లక్షలు మోసం చేశారని పెద్దకడుబూరు మండలం, బసల దొడ్డి గ్రామం కు చెందిన హేమంత్ రెడ్డి ఫిర్యాదు చేశారు. బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో కర్నూలు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, సిఐలు శివ శంకర్, విజయ లక్ష్మీ పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

కర్నూలు నగరపాలక అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ



పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించిన పీజిఆర్‌యస్‌కి 8 ఫిర్యాదులు రాగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు, ఎంఈ మనోహర్ రెడ్డి, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, ఆర్వో స్వర్ణలత, టిడ్కో అధికారి డాక్టర్ పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు

మంగళవారం 07/04/2026

# నందవరంలో రగిలిన 'జెండా' చిచ్చు: కూటమి ధర్మం ఖూనీ





ఖాకీల ముందే పచ్చ నేతల 'రౌడీ' గర్జన.. మిత్రపక్షంపైనే తన్నులాట! లిఅధికార మదంతో రెచ్చిపోతున్న తమ్ముళ్లు.. నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న పోలీసులు!

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

రాష్ట్రంలో అధికార కూటమి మిత్రధర్మం 'నందవరం' సాక్షిగా నవ్వులపాలవుతోంది. పైస్థాయిలో నేతలు మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నా, క్షేత్రస్థాయిలో మాత్రం 'పచ్చ' నేతల అహంకారం అంబరాన్నంటుతోంది. జాతీయ పార్టీ ఉనికినే ప్రశ్నిస్తూ, ఆ పార్టీ జెండాకట్ట నిర్మాణాన్ని అడ్డుకోవడమే కాకుండా.. ఏకంగా పోలీస్ స్టేషన్ లోనే దౌర్జన్యానికి దిగడం ఇప్పుడు జిల్లా రాజకీయాల్లో పెను సంచలనంగా మారింది. లిచట్టం చచ్చిందా? ఖాకీల ముందే ఖూనీ కోరలు! శాంతిభద్రతలకు నిలయంగా ఉండాల్సిన పోలీస్ స్టేషన్ ఇప్పుడు బెదిరింపులకు అడ్డాగా మారింది. స్థానిక ఎస్సై కళ్లముందే అధికార పార్టీ నేతలు రెచ్చిపోయి, మిత్రపక్ష నేతలపై బూతు పురాణం విప్పారు. "బయటకు వస్తే మీ అంతు చూస్తాం.. తంతాం" అంటూ సినిమా స్టైల్ విలనిజాన్ని ప్రదర్శిస్తుంటే, పోలీసులు కనీసం వారిని వారించకపోవడం గమనార్హం. తటస్థంగా ఉండాల్సిన వ్యవస్థలు తలొగ్గి పని చేస్తున్నాయా? అనే అనుమానాలు ప్రజల్లో బలపడుతున్నాయి. లిపచ్చ జెండాకు పచ్చ తివాచీ.. కాషాయ జెండాకు నిబంధనల సంకెళ్లా? గ్రామంలో ఇతర పార్టీల జెండా కట్టలకు లేని అనుమతులు, కేవలం ఒక పార్టీకి మాత్రమే ఎందుకు అడ్డుగా మారుతున్నాయని బాధితులు నిలదీస్తున్నారు. "ఇదేమి రాజ్యం.. దొంగల రాజ్యం" అంటూ బాధితులు రోడ్డుపై బైఠాయించి చేసిన నిరసనతో నందవరం దద్దరిల్లింది. ఎమ్మెల్యే అండ చూసుకొని కొందరు నేతలు చేస్తున్న ఈ అరాచకాలు కూటమి ప్రభుత్వ ప్రతిష్టను గంగలో కలుపుతున్నాయి. లిఢిల్లీ దాకా వెళ్లిన సెగ.. తమ్ముళ్లకు తడిసిపోవడం ఖాయం! ఈ ఘటనపై జాతీయ పార్టీ అధిష్టానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. మిత్రపక్షమని గౌరవిస్తుంటే, వెన్నుపోటు పొడిచేలా వ్యవహరిస్తున్న స్థానిక నాయకుల తీరుపై నివేదికలు సిద్ధమయ్యాయి. కూటమి ధర్మాన్ని కాలరాస్తూ, స్వపక్ష నేతలపైనే రౌడీయిజం చేస్తున్న వారికి త్వరలోనే గట్టి బుద్ధి చెబుతామని ఆ పార్టీ శ్రేణులు హెచ్చరిస్తున్నాయి. నేటి ఈ ఘర్షణ కేవలం జెండా గొడవ మాత్రమే కాదు.. కూటమిలో పెరుగుతున్న అసమ్మతికి, ఆధిపత్య పోరుకు నిలువుటద్దం!

# బాసర క్షేత్రానికి మహర్దశ -రేవంత్ రెడ్డి

రూ. 225 కోట్లతో జ్ఞాన సరస్వతీ ఆలయ పునర్నిర్మాణానికి రేవంత్ రెడ్డి శంకుస్థాపన!

అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దేలా బృహత్ ప్రణాళిక

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులతో కలిసి భూమి పూజ చేసిన ముఖ్యమంత్రి

భక్తుల సౌకర్యార్థం అధునాతన వసతులు, ఆలయ పునరుద్ధరణ పనులకు శ్రీకారం

నిర్మల్, ఏప్రిల్ 06 పల్లె వెలుగు

తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం, నిర్మల్ జిల్లాలోని బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ ఆలయ అభివృద్ధికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సోమవారం ఘనంగా శంకుస్థాపన చేశారు. దక్షిణ భారతదేశంలోనే ఏకైక జ్ఞాన సరస్వతీ క్షేత్రంగా విరాజిల్లుతున్న బాసరను సమగ్రంగా పునరుద్ధరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా రూ. 225 కోట్ల భారీ వ్యయంతో చేపట్టనున్న పునర్నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి భూమి పూజ నిర్వహించారు. ఈ చారిత్రాత్మక ఘట్టంతో బాసర క్షేత్రం ఇకపై అంతర్జాతీయ స్థాయి ఆధ్యాత్మిక కేంద్రంగా రూపుదిద్దుకోనుంది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ ప్రాంగణాన్ని విస్తరించడంతో పాటు, ప్రాచీన సంస్కృతి ఉట్టిపడేలా నిర్మాణాలు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆశీర్వచనాలు అందించారు. అమ్మవారి కృపతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, విద్యార్థులకు జ్ఞాన సముపార్జనలో ఎటువంటి ఆటంకాలు కలగకూడదని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రార్థించారు. ఆలయ అభివృద్ధి పనుల నమూనాను అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వివరించారు. బాసర ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా భక్తులకు కల్పించాల్సిన కనీస సౌకర్యాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. క్యూ లైన్ల క్రమబద్ధీకరణ, విశ్రాంతి గదుల నిర్మాణం, అన్నదాన సత్రాల విస్తరణ మరియు స్నాన ఘట్టాల ఆధునీకరణ వంటి పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయనున్నారు. ముఖ్యంగా అక్షరాభ్యాసం కోసం వచ్చే వేలాది మంది చిన్నారులు మరియు వారి తల్లిదండ్రులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధునాతన వసతులను ఏర్పాటు చేయబోతున్నారు. గోదావరి నది తీరాన ఉన్న ఈ క్షేత్రాన్ని పర్యాటక పరంగా కూడా అభివృద్ధి చేసేందుకు దేవాదాయ శాఖ ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి, ఎంపీలు జి. నగేష్, వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీలు బి. మహేష్ కుమార్ గౌడ్, దండే విఠల్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యేలు ఎ. మహేశ్వర్ రెడ్డి, రామారావు పటేల్, వెడ్మ బొజ్జు మరియు ఇతర ప్రజాప్రతినిధులు కూడా ఈ వేడుకలో భాగస్వామ్యమయ్యారు. ఆలయ పునర్నిర్మాణం కేవలం భౌతిక మార్పు మాత్రమే కాదని, ఇది తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడే ప్రయత్నమని నేతలు అభిప్రాయపడ్డారు. నిధుల కొరత లేకుండా పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు పనుల పర్యవేక్షణ బాధ్యతలను స్వీకరించారు. ముఖ్యంగా క్యాన్సర్ మరియు నేత్ర సంబంధిత వ్యాధులకు ఆర్మీ ఆసుపత్రిలోనే ప్రపంచ స్థాయి చికిత్స అందనుందని తెలిపారు. కీళ్ల మార్పిడి వంటి శస్త్రచికిత్సల కోసం వేచి ఉండే కాలాన్ని తగ్గించేందుకు ఈ కొత్త కేంద్రాలు దోహదపడతాయని వివరించారు. దేశం నలుమూలల నుండి వచ్చే సైనికులకు మరియు మాజీ సైనికులకు ఈ సదుపాయాలు ఒక వరంలా మారుతాయని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో రక్షణ శాఖ ఉన్నతాధికారులతో పాటు ఆర్మీ మెడికల్ కోర్ ప్రతినిధులు మరియు సీనియర్ వైద్యులు పాల్గొన్నారు. నిర్ణీత



కాలవ్యవధిలోపు పునర్నిర్మాణ పనులను పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. కృష్ణశిలలతో ఆలయ గర్భాలయాన్ని మరియు ఇతర మండపాలను నిర్మించే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నారు. ఆధ్యాత్మిక శోభతో పాటు ప్రకృతి సౌందర్యం ఉట్టిపడేలా బాసర తీరాన్ని తీర్చిదిద్దనున్నారు. ఈ పనుల వల్ల స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు, బాసర ఒక ప్రముఖ విద్యా మరియు ఆధ్యాత్మిక కేంద్రంగా మరింత గుర్తింపు పొందుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. బాసర క్షేత్రాన్ని నిర్లక్ష్యం చేసిన గత ఇది తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడే ప్రయత్నమని నేతలు అభిప్రాయపడ్డారు. నిధుల కొరత లేకుండా పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ప్రపంచంలోని అత్యుత్తమ సైనిక వైద్య వ్యవస్థలలో ఒకటిగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. రక్షణ మంత్రి ఆసుపత్రిలోని వివిధ వార్డులను సందర్శించి చికిత్స పొందుతున్న జవాన్లను పరామర్శించారు. వారికి అందుతున్న వైద్య సేవలపై సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, వైద్యులు మరియు నర్సింగ్ సిబ్బంది చేస్తున్న సేవలను అభినందించారు. దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు పనుల పర్యవేక్షణ బాధ్యతలను స్వీకరించారు. ముఖ్యంగా క్యాన్సర్ మరియు నేత్ర సంబంధిత వ్యాధులకు ఆర్మీ ఆసుపత్రిలోనే ప్రపంచ స్థాయి చికిత్స అందనుందని తెలిపారు. కీళ్ల మార్పిడి వంటి శస్త్రచికిత్సల కోసం వేచి ఉండే కాలాన్ని తగ్గించేందుకు ఈ కొత్త కేంద్రాలు దోహదపడతాయని వివరించారు. దేశం నలుమూలల నుండి వచ్చే సైనికులకు మరియు మాజీ సైనికులకు ఈ సదుపాయాలు ఒక వరంలా మారుతాయని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో రక్షణ శాఖ ఉన్నతాధికారులతో పాటు ఆర్మీ మెడికల్ కోర్ ప్రతినిధులు మరియు సీనియర్ వైద్యులు పాల్గొన్నారు. నిర్ణీత పాలకుల తీరును విమర్శించారు. విశ్రాంతి గదుల నిర్మాణం, అన్నదాన సత్రాల విస్తరణ మరియు స్నాన ఘట్టాల ఆధునీకరణ వంటి పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయనున్నారు. ముఖ్యంగా అక్షరాభ్యాసం కోసం వచ్చే వేలాది మంది చిన్నారులు మరియు వారి తల్లిదండ్రులకు ఎటువంటి తమ ప్రభుత్వం ఆధ్యాత్మిక క్షేత్రాల అభివృద్ధికి కట్టుబడి ఉందని, యాదాద్రి తరహాలోనే బాసరను కూడా అద్భుతంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. రూ. 225 కోట్లు ప్రాథమికంగా కేటాయించామని, అవసరమైతే మరిన్ని నిధులు ఇచ్చేందుకు వెనుకాడబోమని స్పష్టం చేశారు. ప్రతి ఏటా జరిగే వసంత పంచమి మరియు శరన్నవరాత్రి ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంతో బాసర వాసుల్లో మరియు భక్తుల్లో కొత్త ఆశలు చిగురించాయి.

# అత్యాధునిక వైద్య విభాగాలకు రక్షణ మంత్రి శంకుస్థాపన

ఆప్తాల్మాలజీ, ఆంకాలజీ, జాయింట్ రీప్లేస్‌మెంట్ కేంద్రాల ఏర్పాటు

ఆర్మీ బేస్ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాల విస్తరణకు భూమి పూజ

సాయుధ దళాల వైద్య సేవల సామర్థ్యం పెంపుదలపై రాజ్‌నాథ్ సింగ్ హర్షం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 06 పల్లె వెలుగు



భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సోమవారం ఢిల్లీ కాంటినెంట్ పరిధిలోని ఆర్మీ హాస్పిటల్ మరియు బేస్ హాస్పిటల్‌లో పలు కీలక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఆర్మీ హాస్పిటల్‌లో నూతనంగా నిర్మించనున్న ఆప్తాల్మాలజీ (నేత్ర వైద్యం), ఆంకాలజీ (క్యాన్సర్ వైద్యం) మరియు జాయింట్ రీప్లేస్‌మెంట్ (కీళ్ల మార్పిడి) విభాగాలకు ఆయన భూమి పూజ నిర్వహించారు. సాయుధ దళాల వైద్య సేవల విభాగంలో భాగంగా, సైనికులు మరియు వారి కుటుంబ సభ్యులకు అత్యున్నత స్థాయి తృతీయ శ్రేణి వైద్య సదుపాయాలను అందించడమే ఈ ప్రాజెక్టుల ప్రధాన ఉద్దేశమని రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఢిల్లీ కాంట్‌లోని బేస్ హాస్పిటల్‌లో కొత్త మౌలిక సదుపాయాల కల్పనకు కూడా మంత్రి రాజ్‌నాథ్ సింగ్ శంకుస్థాపన చేశారు. పెరుగుతున్న రోగుల సంఖ్యకు అనుగుణంగా ఆసుపత్రి సామర్థ్యాన్ని పెంచడం మరియు అత్యాధునిక వైద్య పరికరాలను అందుబాటులోకి తీసుకురావడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఈ సందర్భంగా రక్షణ మంత్రి మాట్లాడుతూ, మన సైనికుల ఆరోగ్యం మరియు సంక్షేమం దేశ భద్రతతో ముడిపడి ఉందని పేర్కొన్నారు. యుద్ధ రంగంలోనే కాకుండా, ఆరోగ్య పరంగా కూడా వారికి అత్యుత్తమ సేవలు అందించడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. నూతనంగా ఏర్పాటు చేయనున్న ప్రత్యేక విభాగాలు సాయుధ దళాల వైద్య సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతాయని రాజ్‌నాథ్ సింగ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా క్యాన్సర్ మరియు నేత్ర సంబంధిత వ్యాధులకు ఆర్మీ ఆసుపత్రిలోనే ప్రపంచ స్థాయి చికిత్స అందనుందని తెలిపారు. కీళ్ల మార్పిడి వంటి శస్త్రచికిత్సల కోసం వేచి ఉండే కాలాన్ని తగ్గించేందుకు ఈ కొత్త కేంద్రాలు దోహదపడతాయని వివరించారు. దేశం నలుమూలల నుండి వచ్చే సైనికులకు మరియు మాజీ సైనికులకు ఈ సదుపాయాలు ఒక వరంలా మారుతాయని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో రక్షణ శాఖ ఉన్నతాధికారులతో పాటు ఆర్మీ మెడికల్ కోర్ ప్రతినిధులు మరియు సీనియర్ వైద్యులు పాల్గొన్నారు. అత్యాధునిక సాంకేతికతతో నిర్మించనున్న ఈ భవనాలు పర్యావరణ హితంగా ఉండనున్నాయని అధికారులు మంత్రికి వివరించారు. ప్రాజెక్టులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని రాజ్‌నాథ్ సింగ్ ఆదేశించారు. సాయుధ దళాల వైద్య విభాగం నిరంతరం తనను తాను ఆధునీకరించుకుంటూ, ప్రపంచంలోని అత్యుత్తమ సైనిక వైద్య వ్యవస్థలలో ఒకటిగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. రక్షణ మంత్రి ఆసుపత్రిలోని వివిధ వార్డులను సందర్శించి చికిత్స పొందుతున్న జవాన్లను పరామర్శించారు. వారికి అందుతున్న వైద్య సేవలపై సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, వైద్యులు మరియు నర్సింగ్ సిబ్బంది చేస్తున్న సేవలను అభినందించారు. దేశ రక్షణలో ప్రాణాలకు తెగించి పనిచేసే జవాన్ల కోసం ఎన్ని నిధులైనా వెచ్చించేందుకు ప్రభుత్వం వెనుకాడదని భరోసా ఇచ్చారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంతో ఢిల్లీలోని ఆర్మీ వైద్య సదుపాయాలు మరో స్థాయికి చేరుకున్నాయని రక్షణ వర్గాలు భావిస్తున్నాయి.

# ప్రజల సమస్యల చట్టపర పరిష్కారానికి తక్షణ కృషి -ఎస్పి కె నరసింహ

సూర్యాపేట క్రైమ్ ఏప్రిల్ 06 పల్లె వెలుగు



పోలీసు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పి నరసింహ జిల్లా పోలీస్ కార్యాలయం నందు పిర్యాదుదారులతో మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన పిర్యాదుదారుల నుండి పిర్యాదులు స్వీకరించారు. ప్రజల సమస్యల పరిష్కారానికై సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా తక్షణ ఆదేశాలు, సూచనలు చేసి సమస్యల పరిష్కారానికి అవసరమైన దిశానిర్దేశం చేశారు. ప్రజల సమస్యలపై త్వరితగతిన చట్టపరమైన చర్యలు తీసుకుని బాధితులకు బరోసా కల్పించాలి అన్నారు.ఎలాంటి సమస్యలు ఉన్న ప్రజలు పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. చట్టబద్ధమైన విధానంలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత చేరువగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Palleveluguneews9@gmail.com